వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 13, సెప్టెంబర్, 2022 16 పేజీలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత లేనివారికి సర్టిఫికెట్లు




16లో...

# అధిక వానలతో అన్నదాతల అవస్థలు

వివరాలు 2లో..

- నాలుగు రోజులుగా కురుస్తున్న వానలకు దెబ్బతిన్న మొక్కజొన్న
- రైతులకు మిగిలేది శూన్యమే!
- ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు



ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

అవసరానికి మించి కురుస్తున్న వానలతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల నెలపాటు వరుసగా కురిసిన వానలతో ఇబ్బందులు పడిన రైతులకు మళ్లీ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న పంట దెబ్బతినడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీ లోని బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాలోని ఏజెన్సీ ప్రాంతంలో 90శాతం ఆదివాసి, లంబాడ గిరిజనులే నివసిస్తున్నారు. దాదాపు 98 శాతం పోడు వ్యవసాయంపైనే ఆధారపడి బతుకు బండిని నడిపిస్తున్నారు. 60శాతం వర్షాధార పంటలే. అదునుగా వరుణదేవుడు కరుణిస్తేనే పంటచేతికి వస్తుంది. లేదంటే ఎండిపోవాల్సిందే. దీంతో రైతు నిండా మునగాల్సిందే. ఎందుకంటే అతివృష్టి అనావృష్టితో పంటనష్టం జరిగితే ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారమూ ఇవ్వదు.

## జాతీయ పంచాయతీ అవార్డుల కోసం పూర్తి సమాచారం అందించాలి



భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

ప్రతి గ్రామ పంచాయతీ కేటగిరిలలో జాతీయ పంచాయతీ అవార్డు కోసం దరఖాస్తు చేసుకునే విధంగా పూర్తి సమాచారం అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ దివాకరతో కలసి జాతీయ పంచాయతీ అవార్డుల కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

16లో...

## జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈనెల 16,17,18వ తేదీలలో నిర్వహించే తెలంగాణ జాతీయ

8లో...

## ఓవర్ లోడ్ లారీలను తనిఖీ చేయాలి

- చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- గోదావరి వద్ద కరకట్టల డ్యామేజి రిపోర్టు ఇవ్వాలి
- ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

ములుగు జిల్లాలో ఇసుక ర్యాంపుల విధానపరమైన అంశాలపై సొసైటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తొమిది లక్షల క్యూసెక్కుల నీరు రావడంవలన కరకట్టలు పూర్తిగా ధ్వంసమైన నేపథ్యంలో వాటి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక ర్యాంపులకు సంబంధించి పట్టా భూములు నది సమీప ప్రాంతాల్లో

16లో...

# అధిక వానలతో అన్నదాతల అవస్థలు

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

అవసరానికి మించి కురుస్తున్న వానలతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. ఇటీవల నెలపాటు వరుసగా కురిసిన వానలతో ఇబ్బందులు పడిన రైతులకు మళ్లీ నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మొక్కజొన్న పంట దెబ్బతినడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏజెన్సీలోని బయ్యారం, గార్ల, గంగారం, కొత్తగూడ మండలాలోని ఏజెన్సీప్రాంతంలో 90శాతం ఆదివాసి లంబాడ గిరిజనులే నివసిస్తున్నారు. దాదాపు 98 శాతం పోడు వ్యవసాయంపైనే ఆధారపడి బతుకు బండిని నడిపిస్తున్నారు. 60శాతం వర్షాధార పంటలే. అదునుగా వరుణదేవుడు కరుణిస్తేనే పంటచేతికి వస్తుంది. లేదంటే ఎండిపోవాల్సిందే. దీంతో రైతు నిండా మునగాల్సిందే. ఎందుకంటే అతివృష్టి అనావృష్టితో పంటనష్టం జరిగితే ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారమూ ఇవ్వదు. కనుక ఆ భారమంతా రైతు మోయాల్సిందే. దీంతో అప్పులపాలుకావడం ఉన్నదిఅమ్మి అప్పులోడికి కట్టడం రైతుకూలీవాడుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. కరువు వస్తే రైతు గుండెల్లో దడపుడుతుంది .అయితే ఈసారికూడా రైతు వరుణదేవుడిపై బారంవేసి మొక్కజొన్న వేశాడు అయితే ఏజెన్సీలో అడవులు ఉండటం వల్ల నేమోగాని అదునుగానే వర్షాలు పడుతాయి కాని ఎందుకో ఏమోతెలియదు గాని అగస్టు నుండి సెప్టెంబరు 6వరకు ఏలాంటి వర్షాలు రాకపోవడంతో కేవలం వర్షాదారంపై అదారపడిన మొక్కజొన్నపాలకంకికి గింజపట్టలేదు. ఇక మొత్తం ఏండిపోతుందని పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాదని దిగులుతో ఉన్న రైతులకు కాస్త ఊరటగా నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతులకండ్లల్లో కొంత సంతోషం కనపడుతుంది అసలే అశవదులు కున్న తరుణంలో ఊహించని విదంగా వచ్చినవానలకు చనిపోతాయని చేతులెత్తిన సమయంలో ఈవానలు ఊపిరి పోయ్యడంతో మొక్కజొన్న కాస్త తెప్పరిల్లింది .అసలే పోతది అనుకుంటే ఈ వానలవల్ల 30శాతం చేతికి వస్తుందని కాస్త గుడ్డిలో మెల్లగా ఉందని, .ఎందుకంటే గతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలోనే కొందరు గిరిజనరైతులకు పోడు హక్కుపత్రాలు ఇచ్చారని, అటుతర్వాత ఒక గుంటకు కూడా పట్టా ఇవ్వకపోవడంతో తమకు రైతు బంధు కూడా రావటంలేదని కెసిఆర్ పట్టాలు ఇస్తానని చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయిందని ఇస్తడు అనే నమ్మకంకూడా సన్నగిల్లిందనే అబిప్రాయంవ్యక్తంచేశారు. వైఎస్పట్టాలకురైతుబం దు వస్తున్నది సాగులోఉండి పట్టాలులేనిమాకు రైతుబందురావడంలేదు . ఈ లాంటి పరిస్థితిలో వరుణదేవుడు కూడా మాపై సకాలంలో దయచూపలేదని, ఐనా చావుబతుకుల్లో ఉన్న తమ పంటలకు కొంత ఊరటగా వచ్చిన ఈవానలవల్ల కొంత వరకు నయమేనని ఈ మాత్రం తమపై జాలి చూపిన వరుణదేవుడికి దండంపెడుతున్నామని, ఎందుకంటే ఈ మాత్రం వర్షం ఈ సమయంలో రాకపోతే మొత్తం దెబ్బతినేదని ఈ వర్షాలవల్ల కనీసం పెట్టుబడి మందమైన దిగుబడి వస్తుందని ఎకరానికి 15వేలవరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని మంచిగా పండితేఎకరానికి 20క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది అంటే 40వేలవరకు రైతుకు పంటపై వస్తుంది 20వేలు పెట్టుబడికి పోగా 20వేలు మిగులు కాని ఈసారి 30శాతంమాత్రమే చేతికి వచ్చెఅవకాశం ఉంటడంతో 7నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి రావచ్చని 14వేలనుండి 16వేలవరకు రావడంతో పంటకుపెట్టుబడికి సరిపోతుంది రైతుశ్రమ మాత్రం వృదాగానే మిగుతుంది. ఏజెన్సీ మండలాలైన బయ్యారం మండలంలో 20వేలు గంగారం మండలంలో 10వేలు గార్ల 5వేలు కొత్తగూడ మండలంలో5వేలవరకు పోడు భూముల్లో మొక్కజొన్న వెయ్యగా సకాలంగా వర్షాలు రాక పోవడంతో గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. ఒకవైపు ప్రభుత్వం గిరిజనులను అన్నివిదాలుగా అబివృద్ధిచేస్తున్నమని వేలాది కోట్లుఖర్చుచేస్తున్నమని చెబుతున్న ప్రభుత్వంను ఇదే గిరిజనులు తాము 30నుండి 40ఏండ్లుగా పోడుకొట్టుకుని సాగుచేసుకుంటున్న తమకు పట్టాలు ఇచ్చి రైతుబందు వర్తింప చేసి ఉంటే కొంతలో కొంతైన మేలు జరిగేదని కాని అ పని చెయ్యకుండా కావాలని కాలయాపన చేస్తున్నదని గిరిజనులుఅరోపిస్తున్నారు. గిరిజన రిజర్వేషన్ కోటాలో మంత్రులు ఏమ్మెల్యేలు యంపిలు అయిన గిరిజనప్రజాప్రతినిదులు తమకోసం ఇప్పట్టివరకు ఏమిచేశారో చెప్పాలని నిలదీశారు. ఏజెన్సీలో సక్రమంగా వైద్యం ఉండదు పోడు భూములకు పట్టాలు ఇప్పించలేరు. సరైన రోడ్లు వాగులపై వంతెనలు నిర్మించలేరు, కాని తమ పేరుతో పదవులు అనుభవిస్తున్నారని గిరిజనులుమండిపడుతున్నారు.

గిరిజన ప్రజాప్రతినిదులు తమపట్ల వివక్షతోనే ఉన్నా వరుణదేవుడి కరుణతో కొంతపంటైనా చేతికి వచ్చేవిదంగా చెయ్యడంతో వ తమకు ఊరట లబించిందనిఅన్నారు .గిరిజన ప్రజాప్రతినిదులు చొరవచూపి పోడు భూములకుపట్టాలు ఇప్పించాలని అదేవిదంగా తక్షణమే 70శాతంగా పంట నష్టపోతున్న గిరిజన రైతులనుఅదుకునే విదంగాచూడాలని కోరారు.



## దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 12 - ప్రభాతవార్త:**



గ్రీవెన్స్ డేలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ప్రజావాణి అనంతరం తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల సందర్భంగా 16న జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో 15 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, పీఆర్ ఈఈలు సుధాకర్, సంక్షేమాధికారి వరలక్ష్మి, ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అనసూర్య, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణిలు పాల్గొన్నారు.



## పర్ణశాల, దుమ్ముగూడెం వద్ద క్రమంగా

# పెరుగుతున్న గోదావరి

**-సున్నంబట్టికి వెళ్ళే ప్రధాన రహదారిపైకి గోదావరి వరద నీరు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

గోదావరి ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది పొంగి ప్రవహిస్తుంది. మండల పరిదిలోని పర్ణశాల, దుమ్ముగూడెం గ్రామాల వద్ద గోదావరి క్రమేణా పెరుగుతుంది. పర్ణశాల వద్ద పుష్కర్‌ఘాట్‌లను తాకుతూ గోదావరి వరద ప్రవహిస్తుంది. గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరగడంతో నదీ పరివాహక గ్రామమైన సున్నంబట్టి గ్రామంవైపు వెళ్ళే ప్రధాన రహదారిపైకి గోదావరి వరద నీరు చేరింది. దీంతో ఆ గ్రామానికి మండలకేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద 21 అడుగులకు గోదావరి నీటి మట్టం చేరింది. గోదావరి నది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని నదీపరివాహక ప్రాంతాలకు చెందిన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా గత మూడు రోజులుగా మండలంలోని భారీ వర్షాలు పడ్డాయి. గత కొన్ని రోజులుగా వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతాంగం భారీ వర్షాలు పడడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పత్తి వరి వ్యవసాయం చేసే రైతులు ఊపిరి పీల్చుకున్నారు.







## మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసిన జేపీసీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్12:**

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఆదివాసీ గిరిజన జేపీసీ నాయకులు కలిసి మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో ప్రభుత్వ భూమిని నిరుపేద ఇళ్లు లేని గిరిజనులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేసినట్లు రాష్ట్ర గిరిజన సమాఖ్య ఉపాధ్యక్షులు సోందె కుటుంబరావు సోమవారం తెలిపారు.

## నేడు మంచినీటి సరఫరాలో అంతరాయం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలో నేడు మంచినీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉపకార్యనిర్వహక ఇంజనీర్ మిషన్ భగీరథ ఇంట్రా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

త్రాగునీరు సర ఫరా చేయు 12 ఎంఎల్‌డీ ట్రీట్మెంట్ ప్లాంట్ శుభ్ర పరిచి, నిర్వహణ చేపట్టుట జరుగుతున్న దని, మరలా ప్లాంట్ నిర్వహణ, శుభ్రపరుచుట పూర్తి అయిన వెంటనే తాగునీటి సర ఫరా పునరుద్దరించబడుతుందని తెలిపారు.

# సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా జరపాలి



**జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 12**

తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైఖ్యతా వజ్రోత్సవాలను సెప్టెంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు మూడురోజుల పాటు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో అధికారులతో వజ్రోత్సవ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజులపాటు జరిగే వజ్రోత్సవాల్లో సెప్టెంబర్ 16న ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 15వేల మందితో భారీ ర్యాలీ చేపట్టాలన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్నవారికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేట్లు చూసేందుకు ఒక నోడల్ అధికారిని నియమించామని, ఒక లక్ష్యం పెట్టుకొని జనసమీకరణ చేయాలన్నారు. 17వ తేదీన జిల్లా కేంద్రంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, రాష్ట్ర రాజధానిలో రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన తర్వాత కొమరంభీం బంజారా భవన్, సంత్‌సేవాలాల్ భవన్‌లను ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వార్డు మెంబర్ నుంచి ప్రతి ఎస్టీ ప్రజాప్రతినిధి, ఎస్టీ ఉద్యోగి, ఎక్కువ సంఖ్యలో కోయ, బోయ, బంజారా ఎస్టీ ప్రజలందరినీ తరలించాలని వీరికి బస్సు సౌకర్యం, టిఫిన్, భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. 18న స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు స్నేహలత మొగిలి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.మధుసూదన్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, అడిషనల్ డి.సి.పి.లు శబరీష్, సుభాష్ చంద్రబోస్, ఖమ్మం, కల్లూరు రెవెన్యూ డివిజన్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.అప్పారావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి కార్పోరేట్ విధానాలను తిప్పికొడదాం

గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:

కేంద్రంలో బిజెపి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తు కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా అవలంభిస్తున్న విధానాలను ఐక్యంగా తిప్పికొడదామని తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న అన్నారు. స్థానిక మంగపతిరావు భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఏఐకెఎస్ మండల 2వ మహసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు అందే సబ్సిడీలను ఎత్తివేసి మూడు నల్లచట్టాలను గతంలో తీసుకొచ్చారని, డిల్లినడిబొడ్డున నిరసనలు చేపట్టి ఎందరో రైతుల బలిదానాల ఫలితంగా చట్టాలను విరమించుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ సవరణచట్టాన్ని తీసుకొచ్చి మోటార్లకు మీటర్లుపెట్టే కుట్రలు చేస్తుందన్నారు.




రాష్ట్రంలో బడారైతులకు లాభం చేకూర్చుతున్న రైతుబంధును వర్తింపకుండా కౌలురైతులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పాత రుణాలను మాఫిచేసి కొత్తరుణాలు అంది స్తామని కెసిఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని కొత్తరుణాలు మంజూరుచేయాలని, పోడురైతుల అందిస్తామన్నా పట్టాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుతా ్వలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ఎండ గట్టేందుకు, రైతాంగ సమస్యల పోరాటాలకి కేసముద్రంలో నిర్వ హించే జిల్లా మహసభలు, నల్గొండలో జరిగే రాష్ట్రమహసభలలో రూప కల్పన చేయనున్నట్లు తెలిపారు. మహ సభల విజయ వంతానికి రైతులు కృషి చేయాలని కోరారు. ఈకార్య క్రమంలో బొబ్బఉపేందర్‌రెడ్డి, గడ్డిపాటి రాజా రావు, లోకేశ్వరరావు, కందునూరి ఉమా మహే శ్వరావు, బాల, లచ్చయ్య, గోవిందు, వశ్యా, రాము, వీరభద్రం, బుజ్జి, వెంకటేశ్వర్లు, వీరభద్రం, వెంకటరెడ్డి, మోహన్, మాజి నాయ కులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత, గిరిప్రసాద్, నర్సింహరావు, వెంకటేశ్వర్లు, రైతులు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఉపేందర్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలపై ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పోరా డాలని మండలాధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని ముడు పుగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా జెర్రిపోతుల ఉపేందర్‌ను నియ మించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ గ్రామపార్టీ అధ్యక్షులుగా తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ షెడ్యూల్ విడుదల

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా ఓపెన్ ఎస్సెస్సీతో పాటు ఇంటర్ పరీక్షల తేదీ షెడ్యూల్‌ను విడుదల చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 26న ప్రారంభమై వచ్చే నెల 4 వరకు ఓపెన్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలు ముగుస్తాయని, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రాక్టికల్ పరీక్షలు వచ్చే నెల 8 నుండి 17 వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ పరీక్షల సహాయాధికారి మందుల శ్రీరాములు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సమాచారం కోసం 9849761012ను సంప్రదించాలని కోరారు.

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

కురవి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అగ్రిగేషన్ కార్డుతో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించాని కోరుతూ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిర్రగోన ఉదయ్‌ధీర్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను జీవో నెం 239ని అనుసరించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అగ్రిగేషన్ కార్డుతో పాటు ఇళ్ల స్థలాలు కేటాయించాని కలెక్టర్‌ను కోరడం జరిగిందని, అందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిపిఆర్వోతో సమావేశం నిర్వహించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

మరిపెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పెదబోయిన వీరబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలో సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 16 వరకు కరీంనగర్ పట్టణంలో నిర్వహించే రాష్ట్ర మహాసభలకు జిల్లా నలుమూలల నుండి విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిధిలుగా కేంద్ర విద్యాశాఖామంత్రి బిందుతో పాటు ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు, కార్యదర్శులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి, శ్రీనివాస్, ప్రదీప్, సుమన్, ప్రియాంక, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలి

గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:



మండలంలో ధరఖాస్తులు చేసుకున్న అర్హులందరికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని న్యూడెమక్రసి మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలని సోమవారం న్యూడెమక్రసి, ఏఐకెఎంఎస్, పివైఎల్, పిఓడబ్ల్యూ ఆద్వర్యంలో మండల కేంద్రంలో పురవీధుల గుండా ప్రదర్శనర్యాలీ నిర్వహించి తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఎదుట దర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు మండలంలో అర్హతలు కలిగి 4వేలమంది ఆసరాకు ధరఖాస్తులు చేసుకోగా కేవలం 1210మందికి మాత్రమే మంజూరు చేశారని, పెన్షన్ మంజూరులో జరిగే అవకతవకలను అరికట్టే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనర్హులకు కాకుండా అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని, అర్హులైన ఇండ్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సిహెచ్ గణేష్, ఎం.మాన్య, వి.సక్రు, ఎం.వీరభద్రం, బి.మంగిలాల్, లక్‌పతి, భద్రయ్య, కొండల్, శారధ, మోహన్, వెంకన్న, గురవయ్య, తదితరులున్నారు. .

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి

కాటారం, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త



కాటారం మండలంలోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లవాడకు చెందిన పర్శవేని చిన్నగట్టయ్యకు చెందిన విద్యుత్ షాక్ గురై మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమరాఉ రూ.45వేల వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూడాలని బాధితుడు పర్శవేన గట్టయ్య కోరారు.

## రేషన్ బియ్యం పట్టివేత

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఆర్ నగర్ ఏరియాలో ఒక డీసీఎం వాహనంలో రేషన్ బియ్యంను తరలిస్తుండగా సివిల్ సప్లయ్ అధికారురి ఎండి అబ్దుల్ రజాక్‌తో కలసి పట్టుకున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణ తెలిపారు. బాంబుల గడ్డ వద్ద తనీఖీలు చేపట్టగా ఒక డీసీఎం వాహనం ఏపీ 29 టీ 9044 వాహనంను తనిఖీ చేస్తుండగా 22 బస్తాల్లో 102 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యంను నింపుకొని వెళ్తున్నారని తెలిపారు. కాగా ఈ విషయంలో విచారణ చేపట్టగా అశోక్‌కుమార్ పరకాలకు చెందిన వాడిగా గుర్తించినట్లు, ఇట్టి బియ్యంను మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్మటం కోసం తీసుకుపోతున్నట్లు తెలిసిందని, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

మహబూబాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని వీఆర్ఏలు సమస్యల పరిష్కారం కోసం గత కొద్దిఇ రోజుల నుండి ఆందోళన చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుమాలిన చర్య అని సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయం ముందు వీఆర్ఏలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు కుమరికుంట్ల నాగన్న, రేశంపల్లి నవీన్, హలావత్ లింగ్యానాయక్‌లు మాట్లాడుతూ వీఆర్ఏలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నప్పటికీ ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. వీఆర్ఏలకు కనీస వేతనాలు, పనిభద్రత, వారసత్వ ఉద్యోగాలు, పేస్కేలు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా అమలుచేయలేదని రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసం దుర్గారావు, వెంకన్న, అయ్యప్ప, కోటేష్, సత్యం, ఉమ, సంధ్య, వెంకటేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కటాఫ్ మార్కులు తగ్గింపు హర్షిందగినది

గార్ల, సెప్టెంబర్12 ప్రభాతవార్త:

పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో దళిత, గిరిజన అభ్యర్థులకు ప్రభుత్వం కట్‌ఆఫ్ మార్కులు తగ్గించడం పట్ల హర్షించదగిన విషయమని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య హరినాయక్ అన్నారు. దళిత, గిరిజన అభ్యర్థులకు కటాఫ్ మార్కులు తగ్గించాలని గతకొన్ని రోజులుగా దళిత, గిరిజన సంఘాల ఆద్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగిందని దీని ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి కటాఫ్ మార్కులు తగ్గించడం జరిగిందని సూచించారు. పోలీస్‌రిక్రూట్‌మెంట్ బోర్డు రాజ్యాంగ విరుద్దంగా అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం పట్ల ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉందని సూచించారు. రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల నియామకాల్లో ఎస్టి, ఎస్సి అభ్యర్థులకు రాజ్యాంగం కల్పించి న రిజర్వేస్లను పాటించాలని కోరారు




# బిల్కిస్ దోషుల విడుదల హేయం

**ఎస్ఎఫ్ఐ డబ్ల్యూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద సదాలక్ష్మి**

పరకాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

బిల్కిస్ బనో కేసులో దోషులను విడుదల చేయాలని మేయమని గుజరాత్ ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసడెంట్ మంద సదాలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, సుప్రీంకోర్టు జీజే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం పరకాలలో మహిళలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర్య వజ్రోత్స వాలు జరుపుకుంటున్న తరుణంలో గుజరాత్ సర్కారు నిబంధనలకు విరుద్ధంగా క్షమాభిక్షను ప్రసాదించడం దారుణమన్నారు. క్రూరమైన నేరస్తులను కాపాడడం ద్వారా సమాజానికి తప్పుడు సందేశమిస్తున్నారని మండిపడ్డారు.




దోషులను తిరిగి అదుపులోకి తీసుకొని బతికున్నంత కాలం జైలుకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. మోగీ నాయకత్వంలో ప్రజలు శ్రమజీవులు, ముఖ్యంగా మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దేశ సంపద అతి కొద్ది మంది చేతిలో ఉందని, అంబానీ ప్రపంచ కుబేరులలో 3వ స్థానంలో వున్నారని అన్నారు. పాలకులు కుబేరుల చేతిలో కీలుబొమ్మగా మారారని చెప్పారు. గుంటి చంద్ర మొగిళి, దుప్పటి సాంబయ్య, బొట్ల ప్రభాకర్, బాలాజీ, వేణు, రాజు, కుమారస్వామి, ఉమా, పోచమ్మ, అమీనా, దేవి, సారమ్మ,

## వీఆర్ఏలను ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య

**-వీఆర్ఏ జేఏసీ చైర్మన్ సూర రాజు**

పరకాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న విఆర్ఏలను అక్రమంగా అరెస్ట్ చేయడం పోలీసులది ఏమైనా చర్య అని వీఆర్ఏల జేఏసీ చైర్మన్ సూర రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ శాఖలో డ్యూటీ చేస్తున్న విలేజ్ రెవిన్యూ అసిస్టెంట్(వీఆర్ఏ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేస్తామని సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీకి 20 నెలలు అవుతున్నా అమలు కావడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వైఫలాల్యలను ఖండిస్తున్నామని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటతప్పారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీఆర్ఏలందరికి పే స్కేల్ ఇవ్వాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు వయసు పైబడిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు రమేష్, సాయన్న, రాకేష్, సాంబయ్య, రవీందర్, విజేందర్, తిరుపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ప్రాణాలను సైతం లెక్కచేయక నైజాంకు వ్యతిరేకంగా పోరాడి 10లక్షల ఎకరాలను పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ఉచ్చరించే అర్హత కూడా బిజెపికి లేదని అన్నారు. సోమవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా నర్సంపేట ఓంకార్ భవన్‌లో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన యోధుల అమరజీవులు భీమిరెడ్డినర్సింహారెడ్డి, మద్దికాయల ఓంకార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అలాగే స్వతంత్ర్య సమరయోధులు నాగెల్లి కొమురయ్యని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దారపు రమేష , రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధా, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, డివిజన్ నాయకులు జన్ను రమేష , కలకోట్ల యాదగిరి, కేశెట్టి సదానందం, గీసపాక కొమురయ్య, కర్నే సాంబయ్య, మార్త నాగరాజు, గణిపాక బిందు, గాదగోని బాబు, సింగిరెడ్డి, బాబా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థినీలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రత్తంగా ఉండాలి

**-వైద్యాధికారిణీ డా.నాగరాణి**

చిట్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నాగరాణి సూచించారు. మండలకేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, కళశాలలో సోమవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, వ్యాధులపై అవగాహన కల్పిస్తూ, పలు ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. శిభిరంలో మున్సిపల్ గోల్కొండ భిక్షపతి, సబ్ యూనిట్ ఆఫీసర్ అలీమ్, సూపర్‌వైజర్‌లు భద్రమ్మ, రాజేందర్, హెల్త్ అసిస్టెంట్ దేవేందర్, ఏఎన్ఎంలు సుమలత, జయలత, స్టాఫ్‌నర్స్ అనురాధ, ఆశా వర్కర్లు మానస, సునీత, విజయ, కృష్ణవేణి, సునీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

వీఆర్ఏలకు మద్దతుగా తెలంగాణ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో యువజన కాంగ్రెస్ నాయకులు రాత్రికి రాత్రి అరెస్టు చేసి పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందిగ్ల అనిల్, వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బొక్కల ప్రమోద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉడుతల కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు పిట్టల లోకేష్, పంతంగి దేవేందర్, మూడు దేవరాజ్, రామును అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో న్యాయ పోరాటాలను ఆపలేరని వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.



## యువశక్తి యూత్ నూతన కమిటీ అధ్యక్షుడిగా చెనబోయిన యాకయ్య

రాయపర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



యువ శక్తి యూత్ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షుడిగా చెనబోయిన యాకయ్య, ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజు, వెంకన్న, కార్యదర్శి కత్తి వెంకన్న, సహాయకార్యదర్శి కాట రమేష్, కోశాధికారి దిగోజు అశోక్, వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పడి శంకర్, గౌరవ అధ్యక్షులు వేముల రమేష్, గౌరవ సలహాదారులు గుమ్మడి రాజు, శ్రీను, మండల ఎల్లయ్య, పరపతి సంఘం అధ్యక్షుడు పిట్టల సమ్మయ్య, కార్యవర్గ సభ్యులు ముప్పిడి సంజీవ(పెద్ద), ముప్పిడి రమేష్ కత్తి ఉప్పలయ్య(పెద్ద), కత్తి సత్తయ్య, ముప్పిడి కుమార్, క్లబ్ ఇంచార్జి ముప్పిడి యాకయ్య(శివ), ఈ కార్యక్రమంలో గౌరవ సభ్యులు కత్తి సోమన్న, ఉప్పలయ్య, శ్రీదర్, బోనగిరి సమ్మయ్య, ముప్పిడి సంపత్, సంజీవ, క్లబ్ సభ్యులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ముప్పై సంవత్సరాల నుండి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఉద్యోగిపై విచారణ చేపట్టాలి

**బీఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్**

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



ముప్పైసంవత్సరాల నుండి ఒకే స్థానంలో పనిచేస్తున్న ఉద్యోగిపై విచారణ చేపట్టాలని బిఎస్పీ పార్టీ అసెంబ్లీ అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. నర్సంపేట గ్రామ పంచాయతీ తర్వాత నగర పంచాయతీగా ఇప్పుడు మున్సిపాలిటి వరకు 30 సంవత్సరాలుగా ఒకే చోట ఉద్యోగం చేస్తు కార్యాలయంలో ఆ ఉద్యోగిని అందరిలా బదిలీ చేయకుండా కార్యాలయానికి ప్రత్యేకంగా ఉంచాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. 1986 నుండి పనిచేస్తున్నటువంటి కార్మికులు గత 35 సంవత్సరాల నుండి ఎటువంటి బదిలీ లేకుండా ఒకే చోట పనిచేస్తున్న వ్యక్తి 1993 నవంబర్ 12న నామినేల్ మాస్టర్ రోలర్ వర్క్ ఇన్స్పెక్టర్గా పని ప్రారంభించినట్లు పలు రికార్డులు ఉండగా రికార్డులు అతని చేతిలో ఉన్నాయని రికార్డులు మార్చి తన వ్యక్తిగత ఆర్డర్ను సృష్టించుకున్నట్లు ఆరోపణలు ఉన్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 1988 నుండి బిల్ కలెక్టర్ వర్ క ఇన్స్పెక్టర్‌గా చేస్తున్నట్లు రికార్డులు సర్దు చేసుకున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. సదరు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారి 1992లో జిఆర్‌వై పనుల నిమిత్తం రికార్డులలో కల్పించి రాసుకున్నట్లు రికార్డులు చూపిస్తున్నాయని ఆరోపించారు. అధికారిపై ఆరోపణలు వస్తున్నప్పటికి అధికారులు స్పందించకపోవడంపై పట్టణ ప్రజల్లో పలు అనుమానాలకు దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా పలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సదరు అధికారిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బుర్రి సాగర్, మండల కన్వీనర్ బస్కె అశోక్, మహిళా కన్వీనర్లు లావణ్య, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ సాదనలో భాగంగా బండి సంజయ్ కమార్‌ని కలిసిన
# ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

*హన్మకొండ, కలెక్టరేట్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

వోబీసీ సాదనలో భాగంగా బండి సంజయ్ కుమర్‌ను ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ కలిశారు.సోమవారం తెలంగాణ రాష్ట్రంలోని ఆరె కులస్తులు ఎదుర్కొంటున్న వోబీసీ సమస్యను సంప్రదింపుల ద్వారా సాధించడంలో తీవ్రంగా కృషి చేయడం జరుగుతుంది.ఈ వోబీసీ సమస్య కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నందున కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యులు భారత హోంశాఖ మాత్యులు అమిత్ షా సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆరె కులం వోబీసీ సమస్యను అమిత్ షా దృష్టికి తీసుకు



వెళ్లాలని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ని,వివేక్ వెంకట్ స్వామిని కలిసి అభ్యర్థించగా వారు సానుకూలంగా స్పందించి నారు.వోబీసీ లేకపోవడం వల్ల ఆరె కుల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధ మయ్యే ఆరె కుల పరీక్షార్థులు ఏ విధంగా నష్టపోతున్నారు అనే విషయం బండి సంజయ్ కుమార్‌కు వివరించగా తాను సాను కూలంగా స్పందిస్తూ అమిత్ షాని ఈ హైదరాబాద్ పర్యటనలో కానీ ఢిల్లీ లో కానీ కల్పించి మాట్లాడి ఈ సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తాననీ హామీ ఇవ్వడం జరిగింది.

## మైక్రో బయాలజీ విభాగంలో అన్‌రెడ్డి మమతకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



కేయూ మైక్రోబయాలజీ విభాగం పరిశోధకురాలు అన్‌రెడ్డి మమత డాక్టరేట్ పొందినట్లు కాకతీయ యూనివర్శిటి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. "ఎక్స్‌ట్రాక్షన్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఫ్రమ్ ఎండోఫైటిక్ మ్యూకర్ సరిసినెల్లాఇడిస్ అండ్ ధేర్ బయోలాజికల్ అప్లికేషన్స్" అనే అంశంపై సమర్పించిన పరిశోధ నాత్మక గ్రంథానికి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. అన్‌రెడ్డి మమత మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొ.ఎడ్ల సుజాత పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు. డాక్టరేట్ పొందిన అన్‌రెడ్డి మమతకు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## సారాయి పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు

*శాయంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరకాల పరిధిలోని శాయంపేట మండలం కొప్పుల శివారుప్రాంతంలో నాటుసారాయి రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు రోడ్‌వాచ్ నిర్వహించినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కె.జగన్నాథరావు తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ద్విచక్రవాహనం హోండా యాక్టివాపై 15లీటర్ల నాటుసారాయిని రవాణా చేస్తున్న శాయంపేట మండలం సూర్యానాయక్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు బోడ సందీప్, బోడ కవితలను పట్టుకోగా బోడ సందీప్ పరారీలో ఉండగా, బోడకవితను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాటుసారాయిని తయారు, రవాణా అమ్మకాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు తీసుకుని కేసులు, పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.పద్మ, సిబ్బంది సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గూడు కూలిపోయే.. ఆసరా లేదాయే

*శాయంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



మండలకేంద్రంలో మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తిపాక గ్రామవాసి పరమల్ల రాములు ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. దీంతో ఇంట్లో సామాగ్రి, నిత్యావసర వస్తువులు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. సోమవారం గ్రామసర్పంచ్ పిలుపుమేరకు గ్రామ కార్యదర్శి శిథిలావస్థకు చేరుకున్న ఇంటిని పరిశీలించి వారికి తగిన జాగ్రత్తలు సూచించారు.

## కేయూ న్యాయశాస్త్ర విభాగ డీన్‌గా
# ఆచార్య విజయలక్ష్మీ

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



కేయూ న్యాయశాస్త్ర విభాగ డీన్‌గా ఓయూ న్యాయశాస్త్ర విభాగ ఆచార్యలు ఆచార్య బి.విజయలక్ష్మిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఆచార్య విజయలక్ష్మి సోమవారం మర్యాద పూర్వకంగా వీసీ ఆచార్య తాటికొండ రమేష్‌ను కలిసారు. ఆచార్య విజయలక్ష్మి 2020లో ప్రొఫెసర్‌గా ఓయూలో నియామకం అయ్యారు. వివిధ అంతర్గత కమిటీలలో సభ్యులుగా ఉన్నారు. న్యాయకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.పద్మజారాణి, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ ఎం.శ్రీనవాస్‌లు తదితరులు ఆచార్య విజయలక్ష్మిని అభినందించారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*శాయంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



వీఆర్‌ఏలు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి మద్దతుగా యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కాంగ్రెస్‌పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శాయంపేట మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లకోసం పోరాడు తున్న వీఆర్‌ఏల అసెంబ్లీ ముట్టడికి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతునొక్కడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామనా న్నరు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, హైదర్ మారపెల్లిరాజు, కట్టయ్య, సదానందం, ఐరాబోయిన రాజు, కుక్కలరాము తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారి చేయాలి

*కురవి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మండలంలోని తట్టుపల్లి గ్రామంలోని సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు గాను దోమల మందును పిచికారి చేయాలని సోమవారం గ్రామస్తులు సర్పంచ్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి గ్రామంలో దోమల మందు పిచికారి చేయడం లేదని ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ప్రజలు వ్యాధులకు గురవుతున్నారని ఇప్పటికైన అధికారులు స్పందించి దోమలు పిచికారి యంత్రాన్ని మరమ్మత్తులు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు.




## భారతదేశానికి భద్రత, భవిష్యత్తు, భరోసా మన ముఖ్యమంత్రి

*ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ:*




భరతదేశానికి భద్రత, భవిష్యత్తు, భరోసా మన ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేకర్ రావు అని మూసాబ్ కూకట్పల్లి హైదరాబాద్ ప్రాంతంలో ఐటి ఉద్యోగులు వెల్ఫేర్ అసోసియేషన్ టీఎస్ చైర్మన్ జగన్మోహన్ రావు అధ్యక్షతన లిగంపల్లి కిషన్ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రాములు, ప్రైవేట్ ఎంప్లాయిస్, ప్రెసిడెంట్ నరేష్, దాదాపుగా 500 మంది ఐటి ఉద్యోగులు పాల్గొని భారత దేశ రాజకీయాలలో ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ ముందుండి ఈ దేశానికి నాయకత్వం వహించాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

## భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు భూపంపిణి చేయాలి

### డీబీఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో ప్రొఫేసర్ జయశంకర్ గ్రామమైన అక్కంపేట గ్రామానికి చెందిన 102 నిరుపేద సెంటు భూమిలేని దళిత కుటుంబాలకు గ్రామంలోని ప్రభుత్వ భూమిని పంపిణి చేయాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ భూమిలేని కుటుంబాలను కలిసి జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం భూమి కొనుగోలు పథకాన్ని తీసుకువచ్చి భూ పంపిణి చేస్తుందని కాని పథకాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు. దళిత కుటుంబాలకు భూ పంపిణి చేయాలని ప్రభుత్వ భూములను అన్యక్రాంతం చేస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి పేదలకు పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు బిక్షపతి, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, అక్కంపేట గ్రామ మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, హేమలత, మంజుల, సాంబలక్ష్మి, సమ్మయ్య, ప్రవీణ్, ఎల్లయ్య, చేరాలు, జంపయ్య, భాగ్యమ్మ, పూర్ణకవిత, ఎలిషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గండ్ర సత్యనారాయణ రావు పరామర్శ

*శాయంపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*



మండలం లోని మాందారిపేట గ్రామంలో కుతాటి సరోజన దినకర్మ సోమ వారం వారి స్వగృహంలో జరగగా భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్య నారాయణ రావు పాల్గొని సరోజన చిత్రపటంవద్ద పూలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కుక్కల భిక్షపతి,మాజీ ఎంపీటీసీ నిమ్మల రమేష్, గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కల తిరుపతి, యూత్ అధ్యక్షుడు కుక్కలరాజు, నాయకులు కొమ్ముల విష్ణు, రజనీకాంత్, నిమ్మల ప్రశాంత్ ఇతరులు ఉన్నారు.




## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

సీజన్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ మదుసుధన్ అన్నారు. మండలంలోని టిఎస్ఆర్ఎస్ స్కూల్‌లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. స్కూల్‌లోని పిల్లలకు రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నందన, హెచ్‌వి వరమ్మ, ఏఎన్ఎం సుజాత, సరిత, హెల్త్ అసిస్టెంట్ సంజీవ్‌కుమార్, రవిచందర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రౌడీ షీటర్లు సత్‌ప్రవర్తన కలిగి ఉండాలని నర్సంపేట ఏసిపి సంపత్‌రావు అన్నారు. మండల కేంద్రం పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లకు ఎటువంటి కేసులు ఉండరాదన్నారు. రౌడీ షీటర్లు సత్ ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. అనంతరం 15మంది రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. సిఐ సూర్యప్రసాద్, ఎస్ఐ నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యాలయ ంలో సోమవారం మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి ఆధ్వర్యంలో వజనేపల్లి శారదా, మామిడి రవి, మామిడి హైమ, కోమటి సరోజన, సుంకరనేని జానకి పార్టీలోకి చేరడం జరిగింది. వీరికి రేవూరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గతంలో ఎంఎల్ఎ ఉన్నప్పుడు ప్రతి విషయంలో రాజకీయంగా, ఆర్థికంగా, హహిళలు ముందుండాలని మహిళలకు పాకాల మహిళా బ్యాంకు ఏర్పాటు చేసి వారి కాళ్ళ మీద వారు బ్రతకాలని ప్రోత్సహించడం జరిగింది. ఇప్పుడు వారు 2000 మంది సభ్యులుగా ఏర్పడి కోట్లల్లో వ్యాపారాలు నిర్వహించడం జరుగుతుంది. మళ్ళీ సేవచేసే అవకాశం వస్తుంది తప్పకుండ మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకుపోతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, రామాంజనేయులు, శీలం సత్యనారాయణ, పాల్గొన్నారు.



## రాళ్ల వర్షాలతో నష్టపోయిన రైతుల్ని ఆదుకోకపోవడం సిగ్గుచేటు

నర్సంపేట, సెప్టెంబర్ 12, భ్రాతవార్త



రాళ్ల వానలతో అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోకపోవడం సిగ్గుచేటని తక్షణమే రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ గత జనవరి నెలలో రాళ్ల వర్షాలతో జిల్లాలో నర్సంపేట, పరకాల నియోజకవర్గాల్లోని రైతులకు మిర్చి, మొక్కజొన్న పంటలు చేతికొచ్చే దశలో నేలరాలి తీవ్రంగా నష్టపోయారని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అకాల రాళ్ల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు పర్యటించి ఆదుకుంటామని హామి ఇచ్చి వెళ్లి 9 నెలలు గడిచిన నేటికి రైతులకు నష్టపరిహారం అందకపోవడం విడ్డూరంగా ఉందని పైగా స్థానిక ఎమ్మెల్యే నష్టపోయిన మిర్చి ,మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం పరిహారం విడుదల చేసిందని పెద్ద ఎత్తున ప్రచార ఆర్భాటం చేశాడని కానీ ఆచరణ నోచుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబూరావు, గౌరవ అధ్యక్షులు నాగెల్లి కొమురయ్య, ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం, ఎంసిపిఐ(యు) డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు జన్ను రమేష్, దిశపాక కొమురయ్య, గాదగోని మాము, కర్నే సాంబయ్య, మహమ్మద్ బాబా, నవీన్, రైతులు పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై కలెక్టర్‌కు వినతి పత్రం



నర్సంపేట, సెప్టెంబర్ 12, భ్రాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా 16 రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను జులై 1వ తారీఖు నుండి నిషేధించాయి. కానీ నర్సంపేట పట్టణంలో అతి తక్కువ మైక్రాన్ గల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్, గ్లాస్‌లను విపరీతంగా విక్రయిస్తున్నారు. వీటి వల్ల పర్యావరణానికి విఘాతం ఏర్పడటమే కాకుండా ముఖ్యంగా ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తున్నందు వల్ల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నియంత్రించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలనీ, విక్రయదారులపై తగు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్ర ం అందించారు. కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ నిర్వాహకులు కోట డేవిడ్, స్వయం కృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన ఎంపిపి

ఖానాపురం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ మైనార్టీ నాయకుడు అన్వర్ పాషాను గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతుండగా అతనిని సోమవారం ఎంపిపి వేములవల్లి ప్రకాష్ రావు పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు బిప్పాడి పూర్ణ, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మర్రి రామస్వామి, పోశెట్టి, ఉప్పు వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన దొంతి

దుగ్గొండి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని లక్ష్మిపురం గ్రామానికి చెందిన తొగరు రవి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. మృతుడి ప్రార్థీవ దేహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాచినపల్లి సర్పంచ్ పెండ్యాల మమత రాజు, నాయకులు చంద్రమౌళి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కటాఫ్ మార్కుల తగ్గింపు ఉద్యమంపై దిగివచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త

ఎస్సై కానిస్టేబుల్ కటాఫ్ మార్కుల తగ్గింపులో జరిగే ఉద్యమంపై వివరణలో భాగంగా దళితరత్న కళ్లపల్లి ప్రణయ్ దీప్ మహాజన సోషలస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గవ ఇంఛార్జి విద్యార్థి నేత మొగిళిచర్ల సందీప్ యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సోమవారం స్థానిక సిద్ధార్థ పీజీ కాలేజీలో ఎస్సై కానిస్టేబుల్ కటాఫ్ మార్కుల విషయంలో అందరికీ సమానంగా చూస్తామని ఎస్సీ ఎస్టీలకు కంటాఫ్ మార్కుల విషయంలో సవరి ంచి తగ్గిస్తామని తను నిండు సభలో ప్రకటించడం అర్హనీయమన్నారు. దానిలో భాగంగా సామాజిక ఉద్యమాల రూపాన్ని తీసుకొని ఛలో అసెంబ్లీ 13 కార్యక్రమాన్ని పిలుపు ఇవ్వడం ఉద్యమం ఏ మలుపు తిరుగుతుందో అనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఇటీవల జరిగిన ఎస్ఐ కానిస్టేబుల్ కటాఫ్ మార్కుల విషయంలో ప్రభుత్వం ఈ రోజు కీలక నిర్ణయం తీసుకొని సీఎం నిండు సభలో ప్రకటించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు విద్యారుథలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ గురుకుల్... అచ్చ గురుకుల్

**వినూత్న రీతిలో అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్**

**టిఎస్ఎస్ఆర్ బాలికల పాఠశాలలో డ్రైవ్ ప్రోగ్రాం**

**శుభ్రత పరిశుభ్రతపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి**

**టిఎస్ఎస్ఆర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.శారద**

**టిఎస్ఎస్ఆర్ పాఠశాల ఫైనాన్స్ అధికారి పరశురాములు**

*ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో స్వచ్ఛ గురుకుల డ్రైవ్ ప్రాగ్రాం ప్రిన్సిపాల్ ఐ. శారద ఆధ్వర్యంలో పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఈ స్వచ్ఛ గురుకుల డ్రైవ్ లో పిల్లలందరూ స్వచ్ఛందంగా వ్యకిగతంగా పాల్గొని పరిసరాల పరిశుభ్రతను చేసి, స్వచ్ఛత గురించి వ్యాసరచన పోటీలలో, ఉపన్యాస పోటీలలో పాల్గొని అవగాహన ఏర్పరుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గురుకుల ఫైనాన్స్ అధికారి పరశురాములు సెప్టెంబర్ 5 నుండి 12 వరకు ప్రతిరోజు పాఠశాలను సందర్శించి స్వచ్ఛ డ్రైవ్ ప్రోగ్రాంని పరిశీలను చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ ముగింపు కార్యక్రమం రోజున పిల్లల చేత నాట్య ప్రదర్శన, ఏకపాత్రాభినయం, కవితలు, వ్యాసాలు, ఉపన్యాసాలు, తరగతి గదుల పరిశుభ్రత, మొక్కలు పెట్టడం, పరిసరాల ఆవరణ చుట్టూ చెత్తను తొలగించడం, స్వచ్ఛ శానిటేషన్ పై పిల్లలతో వివిధ కార్యక్రమాలు చేయించడం జరిగింది. విద్యార్థులు వివిధ కళలను ప్రదర్శించి ప్రత్యేక అధికారి పరశురాములుతో ప్రశంసలు అందుకున్నారు. ఈ కాంపిటేషన్‌లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ కార్యదర్శి సిరంగి మహేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# తొలిమెట్టు కార్యక్రమాన్ని పకడ్బందీగా పర్యవేక్షించాలి

**క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి**

*ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తొలిమెట్టు కార్యక్రమాన్ని పర్యవేక్షణ అధికారులు ఎంఈఓలు, క్లస్టర్ నోడల్ ఆఫీసర్‌లు పక్కాగా పర్యవేక్షించాలని విద్యాశాక క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి అన్నారు. టిఎస్ఆర్ఎస్ బండారుపల్లి పాఠశాలలో మొదటి రోజు శిక్షణా కార్యక్రమం బద్ధం సదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని సంవత్సరం మొత్తం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. క్లస్టర్ నోడల్ అధికారులు పర్యవేక్షణలో భాగంగా పిల్లల అభ్యసన స్థాయి, ప్రస్తుత పరిస్థితి, న్యాస్ ఫలితాలను విశ్లేషించుకోవాలని, తొలిమెట్టు మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని ఆయన సూచించారు. బోధన అభ్యసన ప్రక్రియలు, ప్రణాళికలు తయారు చేసుకోవాలని, బహుళ తరగతి బోధనపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి నెల సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సాంబయ్య, అర్శం రాజులు శిక్షణా శిభిరాన్ని సందర్శించి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో అబాస్ అటెండెన్స్ వేయాలని, విద్యార్థులకు రెండు జతల దుస్తులు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల వివరాలు తప్పకుండి చైల్డ్ ఇన్ఫో లో నమోదు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, క్లస్టర్ నోడల్ అధికారులు, డిసిఈబి సెక్రటరీ విజయమ్మ, అసిస్టెంట్ సెక్రటరీ విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలపరిష్కారంలో పీఆర్‌టీయు ముందంజ

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌ఫూర్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఇప్పగూడెం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెంబర్‌సిప్ కాంపెయిన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పీఆర్‌టీయు జనగామ జిల్లా అధ్యక్షులు కోల్ల మహిపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తూ వాటి పరిష్కారానికి పీఆర్‌టీయు ముందుంటుందన్నారు. పోరాటాల ఫలితమే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు దసరా సెలవులలోజరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, మండల అధ్యక్షుడు గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర బాధ్యులు ప్రకాష్, రాజేంద్రప్రసాద్, రఘు, దేవేందర్‌రెడ్డి, రమేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.




## వీఆర్‌ఏల ముందస్తు అరెస్టు

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*

వీఆర్‌ఏ పేస్కేల్ జీవోను విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్‌ఏలు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడిలో భాగంగా స్టేషన్‌ఘన్‌ఫూర్ మండల పరిధిలోని వీఆర్‌ఏలను స్థానిక పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏల పేస్కేల్ జీవోను విడుదల చేస్తానని చెప్పినసీఎం కేసీఆర్ తమను అక్రమ అరెస్టులు చేయించడం బాధాకరమన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో వీఆర్‌ఏలు వెంకట్రాజం, రాజయ్య, పోతరాజు, అనిల్, రామనర్సయ్య, భాస్కర్ ఉన్నారు.






## ఈనెల 14, 15న సెలవుదినాలుగా ప్రకటించాలని పీవోకు వినతి

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ఆదివాసీ గిరిజన సాంప్రదాయ పండుగైన ' పెద్దల పండుగ ' సందర్భంగా



ఈనెల 14, 15వ తేదీలలో ఐటీడీఏ పరిధిలోని అన్ని విభాగాలలో విధులు నిర్వహిస్తున్న వారికి మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులకు సెలవు దినాలుగా ప్రకటించాలని కోరుతూ తుడుం దెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడెం బాబు, సంఘ సభ్యులు కొర్న వెల్లి విష్ణు, కుర్సం శ్రీధర్‌లు సోమవారం ఐటీడీఏలో జరిగిన గిరిజన దర్బార్‌లో పీఓకు వినతిపత్రం అందజేశారు.

## పోడు సమస్యపై సేవాలాల్ సేన పోరాటం

*ములుగు టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పోడు భూముల సమస్యలపై సేవాలాల్ సేన దశ దశలుగా పోరాటం చేస్తూ 12 రోజులుగా 2763 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ పోడు సమస్యలపై ప్రగతిభవన్ ముట్టడి అనే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిందని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల సమస్యలకై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేస్తూ, త్వరలో పోడు సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు.

## ఎక్స్‌సర్వీస్‌మెన్‌లకు కట్‌ఆఫ్ మార్కులు వర్తించాలి

*ములుగు టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

పోలీస్ నియామక పరీక్ష కటాఫ్ మార్కులను ఎక్స్‌సర్వీస్‌మెన్‌లకు కూడా తగ్గించాలని మాజీ ఆర్మీ జవాన్ మావురపు అనిల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా స్పందిస్తూ కటాఫ్ మార్కులు తగ్గించనున్నట్లు తెలిపి వారిలో ఆనందం నింపారని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:*

మండలంలోని శివునిపల్లి గ్రామంలో ఈనెల 7వ తేదీన విద్యుత్‌షాక్‌తో పుంజురి శివ(19) అనే యువకుడు మృతిచెందాడు. ఈసందర్భంగా సోమవారం ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ తరుపున మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో యూత్ గౌరవ అధ్యక్షులు బూర్ల శంకర్, యూత్ అధ్యక్షులు గోరంట్ల యాదగిరి, ఉపాధ్యక్షులు బాలబోయిన సాంబరాజు, ప్రధాన కార్యదర్శి శాగ సురేష్, కోశాధికారి పిట్టల అనిల్, ఆర్గనైజర్ పిట్టల రమేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈనెల 16,17,18వ తేదీలలో నిర్వహించే తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల నిర్వహణకు చేపట్టే ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా ఉండాలన్నారు. జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గంలో అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. జనగామలో ప్రెస్టన్ కళాశాలలో ఎంపిక చేయడం జరిగిందని, స్టేషన్ ఘన్‌పూర్‌లో విద్యాజ్యోతి స్కూల్, పాలకుర్తిలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద స్థలాలను కార్యక్రమాల నిర్వహణకు సిద్ధం చేయాలన్నారు. 16వ తేదీన ప్రతీ నియోజకవర్గంలో సుమారు 15వేల మందితో ర్యాలీ చేపట్టడం జరుగుతుందని ర్యాలీలో 8వ తరగతిపై చదువుతున్న విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, అదేవిధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులను తరలించేందుకు రవాణాకై పాఠశాలల బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అందుకు రూట్‌మ్యాప్‌కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొన్నవారందరికి భోజన సౌకర్యాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. 17వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఆదివాసి బంజారా భవన్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమాలకు జిల్లానుంచి 3వేల మంది గిరిజన ఉద్యోగులు ప్రజాప్రతినిధులను తరలిస్తున్నందున ఆర్‌టీసీ బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలోరాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు పాల్గొంటున్నందున కలెక్టర్ కార్యాలయాన్ని అందంగా అలంకరించాలని, సాంప్రదాయ పద్ధతుల్లో మావిడాకుల తోరణాలు, పూలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. త్రివర్ణ రంగులతో బెలూన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈసందర్భంగా 2016నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై మంత్రి ప్రసంగించ నున్నందున ప్రసంగ నివేదిక కొరకు ఒకపేజీ నిండకుండా ప్రగతి నివేదిక సీపీఓ కార్యాలయానికి పంపించాలన్నారు. 18వ తేదీన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందుకు పాఠశాల విద్యార్థులతో జాతీయ సమైక్యతపై కార్యక్రమాలను రూపొందించు కోవాలనా ్నరు. అదేవిధంగా జిల్లాలో పలు కళారూపాలను ఆహ్వానించాలని, తెలంగాణ సాంస్కృతిక సారధులతో కార్యక్రమాలు చేపట్టాలని డీపీఆర్వోని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీసీ ఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కరకట్టకు శాశ్వత పరిష్కారం

## జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రామన్నగూడం పుష్కరఘాట్‌ను ములుగు జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ సోమవారం సందర్శించి గోదావరి వరద ఉధృతిని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధిశాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గోదావరి కరకట్ట పనులకు తక్షణ చర్యల కోసం పరిశీలించడం జరిగిందని త్వరలోనే మేడిగడ్డ నుంచి భద్రాచలం వరకు కరకట్ట నిర్మాణ పనుల శాశ్వత పరిష్కారం చేయడానికి అంచనాలు వేయడం జరిగిందన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ ద్వారా రూ. 450 కోట్లతో పనులు కార్య రూపం దాల్చనున్నాయని అయన తెలిపారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిఈ ప్రవీణ్‌తో కరకట్ట మరమ్మతుల పనులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి డీఈ కి పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలతో మరమ్మతు పనులు చేసి సమస్య పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, రామన్నగూడెం ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, జాడి భోజారావు, టీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# నక్సల్స్ చదువుకున్న అజ్ఞానులు

## జనజీవన స్రవంతిలో కలవాలి
## అమాయకుల ప్రాణాలు తీస్తున్నారు
## మావోయిస్టుల అచూకి తెలిపితే పారితోషికం
## వెంకటాపూర్ ఎస్సై ఎస్‌కె. తాజొద్దీన్

**వెంకటాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ ఉనికిని చాటుకునేందుకు అలజడులు సృష్టిస్తున్న మావోయిస్టుల ఆచూకి తెలిపిన వారికి తగిన పారితోషికం ఇస్తామని వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజొద్దీన్ అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నక్సల్స్ ఫొటోలు, పారితోషికాల వివరాలతో కూడిన గోడ పత్రికను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ గ్రామాల్లో నక్సల్స్ అమాయకులైన ప్రజలను భయభ్రాంతులకు అమాయకులను ఇన్ఫార్మర్ల పేరుతో చంపి హింసను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర డిజిపి ఆదేశం మేరకుములుగు ఎస్పీ, ఏఎస్పీల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ ప్రజల ప్రాణాలు కాపాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మావోల అలజడి ఉన్న గ్రామాల్లో పోస్టర్లను, ఫ్లెక్సీలను



అంటించామని తెలిపారు. ఎవరికైనా ఎలాంటి సమాచారం ఉన్న తమకు తెలియజేయాలని, పోలీసులకు సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. నక్సల్స్‌లో కూడా చదువుకున్న అజ్ఞానులు ఉన్నారని, వారి ప్రోత్సాహం వలన యువత దళాలలో చేరి తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువత తాత్కాలిక కోపాలకు, ఆవేశాలకు పోయి తమ భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఆయన అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుతూ యువత ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై కోరారు. తుపాకి పట్టుకుని అడువుల్లో ఉంటూ ప్రజలను ఇబ్బంది పెట్టడం నక్సల్స్‌కు సరైంది కాదని అన్నారు. నక్సల్స్ ఇప్పటికైనా తుపాకి వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని ఎస్సై తాజొద్దీన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్ మేడబోయిన అశోక్, పంచాయతీ కార్యదర్శి దామోదర్, పంచాయతీ సిబ్బంది మెట్టు బిక్షపతి, గ్రామ పెద్దలు, యువకుల పాల్గొన్నారు.

# ప్రజల నుండి వినతులను స్వీకరించిన కలెక్టర్



**భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త**
ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణీలో 43 ధరఖాస్తులు రాగా వాటిని సంబందిత శాఖల అధికారులకు పరిష్కరించటం కోసం ఆయా శాఖలకు సిఫారసు చేశారు.

# జాతీయ సమైక్యత

## వజ్రోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలి
## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను నిర్వహించుటకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు నోడల్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కమీషనర్ ప్రావీణ్య అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి గ్రౌండ్, హయ గ్రీవాచారి మైదనాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 18 వరకు తెలంగాణ జాతీయ సమైఖ్యత వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా కేంద్రంతో పాటుగా పరకాల నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరిగే వజ్రోత్సవాలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో వాసుచంద్ర, నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ రషీద్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈ సంజయ్, రవికుమార్, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మెన శ్రీను, డీపీవో జగదీష్, మెప్మా పీడీ భద్రునాయక్, ఎంఎెచ్‌వో జ్ఞానేశ్వర్, తహసీల్దార్ జీ.రాజ్‌కుమార్, జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# అందరం కలిసి పనిచేద్దాం.. సమస్యలు పరిష్కరించుకుందాం

## కేయూ వీసీ ఆచార్య టి.రమేష్




**ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:**
అందరం కలిసి పనిచేద్దాం, సమస్యలు పరిష్కరించుకుందాం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, సెక్రటరీలు, కరస్పాండెంట్‌ల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కళాశాలల మధ్యఆరోగ్యకరమైన పోటీ అవసరమని అన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు. 2020జాతీయ విద్యావిధానం ప్రకారం 2030వరకు ప్రైవేటు కళాశాలలు కూడా నాక్‌కు సిద్ధం కావాలని అన్నారు. యూనివర్శిటీ నుంచి వందశాతం సహకారం ఉంటుందన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా ఉన్న కోర్సులు ప్రవేశపెట్టాలని అన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ నిబంధనలు విధిగా పాటించాలని, కోవిడ్ అనంతరం పరిస్థితులు చక్కదిద్దుకుంటున్నాయని అన్నారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ ఓటీపీ కొరకు ప్రిన్సిపాల్‌లు వారి మొబైల్ నంబర్లు సమర్పించాలని, బోధన ఉద్యోగులు ఇన్విజిలేషన్ డ్యూటీ చేయాలన్నారు. కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య వి.రామచంద్రం మాటా ్లడుతూ కళాశాలలు మౌలిక వసతులపై శ్రద్ధపెట్టాలన్నారు. అకాడమిక్ ఆడిట్ డీన్ డాక్టర్ జి.షమితా మాట్లాడుతూ ఆల్మనాక్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. బోధనా ఉద్యోగుల సర్వీస్‌లను రాటిపై చేసుకోవాలని అన్నారు. సమావేశంలో డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ సంజీవరావు, డాక్టర్ రవీందర్, డాక్టర్ టీఎస్.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ శేషాచలం, డాక్టర్ ప్రొలారం, మల్లేశం, బుచ్చిరెడ్డి, సహాయ రిజిస్ట్రార్ ఆర్.శ్రీలత దేవితోఆటు అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలుపోతున్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోరా?

## మృతులకుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

## అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసణ

**పోచ్మమైదానం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ 12వ డివిజన్‌లోని దేశాయిపేట పైడిపల్లి మధ్య రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం, కాంట్రాక్టర్ రవీందర్ రెడ్డి నిర్లక్ష్యం వల్ల సామాన్య ప్రజలు మరణిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోరా అని అఖిలపక్ష నాయకులు సూటిగా ప్రశ్నించారు. రోడ్డు నిర్మాణ, కల్వర్టు పనుల జాప్యాన్ని నిరసిస్తూ సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో 12వ డివిజన్ పైడిపల్లి దేశాయిపేట ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రూ. 4 కోట్ల సీడీఎఫ్ నిధులతో 2018 సెప్టెంబర్ 5న అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరేపల్లి క్రాస్ నుంచి లక్ష్మీమెగా టౌన్ షిప్ వరకు రోడ్డు విస్తరణ, కల్వర్టు నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గతంలో శంకుస్థాపన చేశారని, 4 సంవత్సరాలు గడుస్తున్నా నేటికి పనులు పూర్తికాలేదన్నారు. కల్వర్టు నిర్మాణం పూర్తి కాకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని రెండురోజుల క్రితం ఇదే కల్వర్టులో పడి ప్రశాంత్, గౌతమ్ అనే ఇద్దరు యువకులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరిగినప్పటికీ స్థానిక కార్పోరేటర్ సంఘటన స్థలానికి రాకపోవడం డివిజన్ సమస్యపై స్పందించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక కార్పోరేటర్ స్పందించి ప్రభుత్వం ద్వారా స్పందించి మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు స్పందించకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ విలీన గ్రామాల వరంగల్ మండల కాంగ్రెస్ అద్యక్షులు జన్ను అరుణాకర్, జిల్లా కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ సిపతి మోహన్, జన్ను హరిబాబు బీజేపి 3వ డివిజన్ అద్యక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కంది కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతం భాస్కర్, బొక్క నిరంజన్, సురేష్, శ్రీకాంత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

## రాజ్యాంగాన్ని అనుసరించి సమ్మె చేస్తే అరెస్టులా..?

### అధ్యక్షులు విష్ణుమూర్తి



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని వీఆర్ఏలు గత 50రోజుల నుంచి హక్కుల కోసం నిరవధిక సమ్మెలో పాల్గొనగా నేడు శాంతియుతంగా అసెంబ్లీని ముట్టడించే కార్యక్రమంలో ఉన్నందున స్థానిక ఎస్సై పరమేష్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేసినట్టు వారు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో సామాన్యప్రజలు చిన్నపాటి ఉద్యోగస్తులకు జీవించే హక్కుకూడా లేదన్నారు. ఈ సమ్మెకు మా పూర్తి మద్ధతు ఉంటుందని కాంగ్రెస్ నాయకులన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు తమ హక్కుల కోసం డిమాండ్లను నెరవేర్చుటకు గత కొన్ని రోజుల నుంచి సమ్మెలో పాల్గొనగా తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం అధ్యక్షులు విష్ణుమూర్తితో పాటు ఉపేందర్ నర్సింహులు స్వాతి కుమార్ ఈశ్వరి రాజయ్య రవి తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు.

## అరెస్టుల అడ్డుతో నిరవధిక సమ్మెను ఆపలేరు

### మండల వీఆర్ఏల సంఘం చైర్మన్ ప్రవీణ్‌కుమార్



**సంగెం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టుల అడ్డుతో వీఆర్ఏల నిరవధిక సమ్మెను ఆపలేరని, సంగెం మండల వీఆర్ఏల సంఘం, చైర్మన్ ఆకుల ప్రవీణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వీఆర్‌లే జాక్ ఈనెల 13న తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి ధర్నాను పురస్కరించుకొని సంగెం మండల వీఆర్ఏల సంఘ సభ్యులను 48 గంటల ముందుగానే సోమవారం తెల్లవారుజామున 4 గంటలకే తమ ఇండ్లలో నిద్రిస్తున్న వీఆర్‌లను సంగెం పోలీసులు తలుపులు తట్టి బలవంతంగా అరెస్టు చేసి పోలీస్టేషన్‌కు తరళించారు. ఈ సందర్భంగా ఉగ్రోహోక్తులైన వీఆర్ఏల సంఘం చైర్మన్ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ 50 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వ నిస్సహతతో రాష్ట్రంలో 30 మంది వీఆర్ఏలు అసువులు బాసినప్పటికి కేసీఆర్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం చెందారు. సోమవారం జరిగిన అసెంబ్లీలో వీఆర్ఏలు ఎక్కడ పనిలేక సమ్మె చేస్తున్నారని అనడం అత్యంత భాధాకరమని ఎన్ని అడ్డకులు ఎదురైనా సమ్మె విరమింపచేసేది లేదని స్పష్టమైన జీఓ వచ్చేంత వరకు సమ్మె ఆగదని ఇంకా వీఆర్ఏల ఆత్మహత్యలు జరిగినట్లయితే పూర్తి భాధ్యత కేసీఆర్‌దేనని అన్నారు. అరెస్టయిన వారిలో వీఆర్ఏల జిల్లా ప్రధాన కార్యదర్శి జీజుల సత్యదేవ్, మండల వైస్ చైర్మన్ వెంకట్రాజం, వేణు, యాకయ్య, లింగమ్మ, తదితరులున్నారు.

## కొండా సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరికలు



**ఖిలావరంగల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 39వ డివిజన్‌కు సిద్ధాం రాముతన అనుచరులతో కలిసి సోమవారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ సమక్షంలో వారి ఇంటి వద్ద జరిగిన సమావేశంలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కొండా మురళీధర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ మాట్లాడుతూ కొండా దంపతులను నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా తాము అండగా ఉంటామని అధికార పార్టీ వాళ్ళు కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెడద వీరన్న, మీసాల ప్రకాష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మమత మృతి బాధాకరం

## ప్రభుత్వ పరంగా సమాయం అందిస్తా

### నాగుర్ల వెం కన్న

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని చింతలపల్లి గ్రామంలో లొల్లేటి మమత (38) సోమవారం కరెంట్ షాక్‌తో చనిపోగా మృతురాలు, కుటుంబాన్ని ఆరే కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర రైతు రుణ విమోచన క మీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబాన్ని ప్రభుత్వం తరుపున ఆదుకునేలా ప్రయత్నిస్తానన్నారు. అనంతరం అదే గ్రామంలో ఆరేకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంబీర్ నర్సింగరావు, తల్లి సుశీల చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోర్లా చందర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇంగ్లీ శివాజీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, జిల్లా నాయకులు పేర్వాల లింగమూర్తి, హింగే భాస్కర్ సుకినే సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్, సందె చందర్ రావు, మోరె సుబ్బారావు, ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, ఎంపీటీసీ బొంకూరి రంజిత్ రవీందర్, తదితరులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో గంటా రవికుమార్

**ఖిలావరంగల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర బీజేపి రథసారథి బండి సంజయ్ కుమార్ సెప్టెంబర్ 12 నుంచి 22 వరకు కుత్బుల్లాపూర్‌నుంచి సాగించే ప్రజా సంగ్రామ యాత్రలో తొలి రోజు యాత్రలో ఆయన వెంట వరంగల్ తూర్పు బీజేపి నాయకులు గంటా రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం మదిలో కొత్త ఆశలు నింపుతూ టీఆర్ఎస్ అవినీతి కుటుంబ నియతృత్వ పాలనకు వ్యతిరేఖంగా ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా బండి సంజయ్ నాల్గొ విడత సంగ్రామ యాత్రంలో తొలి రోజు ఆయనను కలిసి పాల్గొన్నట్లు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందించిన సర్పంచ్ కవిత కుమార్

**ధర్మసాగర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని దేవునూరు గ్రామానికి చెందిన పోడిశెట్టి రమేష్, నరేష్‌ల తల్లి పోడిశెట్టి జయమ్మ ఇటీవల మరణించగా సోమవారం గ్రామ సర్పంచన చిర్ర కవిత కుమార్ జయమ్మ కుటుంబాన్ని పరామర్శించి, రూ. 5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా, అన్ని వేళలా అండగా ఉంటానని సర్పంచ్ కవిత కుమార్ జయమ్మ కుటుంబానికి భరోసా కల్పించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మోహన్, రాజమొగిలి, తుమ్మనపల్లి మహేందర్ చిట్యాల దయాకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# మందు బాబులకు అడ్డాగా మారిన అంగన్‌వాడీ సెంటర్..!

*జఫర్‌గఢ్, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త):*
జఫర్‌గఢ్ మండలకేంద్రంలోని వడ్డేగూడెం అంగన్‌వాడీ సెంటర్లు మందుబాబులకు అడ్డాగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. దేవాలయం లాంటి విద్యాలయంలో అసాంఘిక కార్యక్రమాలు విచ్చలవిడిగా తాగి మందుబాటిళ్లను పగులగొట్టి మూత్రవిసర్జన చేస్తూ నానా హంగామా చేస్తు అసాంఘిక కార్యక్రమాలకు అంగన్‌వాడీ సెంటర్లు అడ్డాగా మారుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# రైతాంగసాయుధ పోరాట వారోత్సవాల బహిరంగసభను జయప్రదంచేయాలి

*లింగాలఘణపురం, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త):*
మండలకేంద్రంలో వీరతెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్ కరపత్రాలు సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా గోసంగి శంకరయ్య అధ్యక్షతన జరిగిన



మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా బొట్ల శేఖర్ హాజరై మాట్లాడుతూ రైతాంగసాయుధ పోరాట వారోత్సవాల బహిరంగసభను జయప్రదంచేయాలని, అలాగే గ్రామ గ్రామాన వారోత్సవాలను జరుపాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం లింగాలఘనపురం మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్, మండల కమిటీ సభ్యులురాపోలు సమ్మయ్య, తూటిదేవదానం, మబ్బు ఉప్పలయ్య, చెన్నూరు ఉప్పలయ్య పాల్గొన్నారు.


**- బచ్చన్నపేటలో..:**
రైతాంగ వారోత్సవాల సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంతోపాటు తమ్మడపల్లి, చిన్నరాంచర్ల, పోచన్నపేట గ్రామాలలో అమరవీరులను స్మరించుకుంటు జీపుజాతను నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గొల్లపల్లి బాపురెడ్డి, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ అమరవీరుల సంస్మరణ జనగామలోని ప్రెస్టన్‌గ్రౌండ్‌లో భారీబహిరంగ సభకు సీపీఎం ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరి రావడం జరుగుతుందని, ఈసభను ప్రజలు పెద్దఎత్తున కదలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల నాయకులు రావుల రవీందర్‌రెడ్డి, అశోక్, జనార్దన్, యెల్లయ్య, కంత్రి ఐలయ్య, సుధాకర్, సిద్ధులు పాల్గొన్నారు.



# రియల్ ఎస్టేట్ దందాకు తెగబడుతున్న తెరాస ప్రభుత్వం..

**-నష్కల్ గ్రామస్తులతో ఆర్డీవో కార్యాలయంలో వినతి**

*స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త):*
అధికారం ముసుగులో టీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ఎస్టేట్ దందాకు తెగబడుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం వంగాలపల్లి, నష్కల్ గ్రామానికిచెందిన నిరుపేద వెనుకబడిన తరగతులకు చెందిన రైతులకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన భూములను లాక్కుంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ ఆయా గ్రామాలకు చెందిన రైతులతో కలిసి బీజేపీ రాష్ట్రనాయకులు బొజ్జపల్లి సుభాష్ ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ సదరు గ్రామాల్లోని నిరుపేదలైన షెడ్యూల్ కులాల, వెనుకబడిన తరగతుల రైతులకు గత ప్రభుత్వం 143సర్వే నంబర్‌లో సుమారు 50మందికి 62ఎకరాల భూమిని పంచి ఇచ్చి పట్టాలు కూడా అందించారని, అప్పటి నుంచి ఆ భూమిలో బాధిత రైతులు పంటలు వేసుకుని సాగు చేసుకుం టున్నారని, ఆ భూములకు రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి వసతి కల్పించినట్లయితే రెండుపంటలు పండించుకోవడానికి ఆస్కారం ఉందన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత ్వం సాగునీటి వసతి కల్పించకపోవడంతో పాటు ఇచ్చిన భూమిని లాక్కో వడానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పేరుతో సీఎం కేసీఆర్ తన కుటుంబ ఖజానా నింపుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్‌కు మరోసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ వరంగల్ పార్లమెంటరీ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, జిల్లా నాయకులు గంటె ఉపేందర్‌యాదవ్, శాగంటి అనిల్, రాజరపు మరియన్న, పాశం రాజేందర్, పాశం వినోద్, జేరిపోతుల విజయ, జేరిపోతుల స్వామిదాస్, జేరిపోతుల మేరీ పాల్గొన్నారు.




# యువజన కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు

*జఫర్‌గఢ్, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త):*
వీఆర్ఏల సమస్యలు పరిశోధించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ వైస్‌ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్ అన్నారు. వీఆర్ఏల అసెంబ్లీ ముట్టడిలో భాగంగా పోలీసులు యువజన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018ఎన్నికల్లో కేసీఆర్ చెప్పినట్లుగా నిరుద్యోగులకు భృతి కల్పించాలని, రెండులక్షల ఉద్యోగాలని యాభైవేలుకూడా పూర్తిచేయలేదని విమర్శించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ప్రకటించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని డిమా ండ్‌చేశారు. అరెస్టు అయినవారిలో యూత్‌కాంగ్రెస్ మండల నాయకులు మైదాస్ తిరుపతి, వంగ రమేష్, ఎరుకల రాజిరెడ్డి, భిక్షపతి, వీఆర్ఏలు ఉన్నారు.

**- దేవరుప్పులలో..:**
వీఆర్ఏలకు మద్దతుగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో ముట్టడికి సిద్ధంగా ఉన్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి యాకస్వామి, రెడ్డిరాజుల ఎల్లప్ప, ఇనుముల నాగరాజు, ఉప్పుల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*బచ్చన్నపేట, సెప్టెంబరు 12, (ప్రభాతవార్త):*
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ యుఎస్‌పీసీ తలపెట్టిన ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇప్పరాంరెడ్డి, వి.దివాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నవారు విలేకరులతో మాట్లాడుతూ కొన్నేళ్లుగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టి ఖాళీలను భర్తీచేయకపోవడంతో విద్యాబోధన కుంటుపడిందన్నారు. బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నారన్నారు. పాఠశాలల్లోని ఖాళీలను భర్తీచేయని ప్రభుత్వం కనీసం విద్యావలంటీరీలను నియమించకపోవడం విచారకరమన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. దసరా సెలవుల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని, 317బాధిత ఉపాధ్యాయుల అప్పీలన్నింటిని పరిష్కరించాలని, పారిశుధ్య కార్మికులను నియమించాలని, కనీస వసతులను కల్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు. రిలే దీక్షలకు ప్రభుత్వం అనుమతించనందున రేపటి ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.యాదయ్య, యాకస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**
ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ యుఎస్‌పీసీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.శ్రీనివాస్, ఎండి.షరీఫ్ పిలుపునిచ్చారు. సోమవారం వారు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యావలంటీర్లను, పారిశుధ్య కార్మికులను వెంటనే నియమించాలని డిమాండ్‌చేశారు. సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. రిలేనిరాహారదీక్షలకు ప్రభుత్వం అనుమతించనందున చేపట్టిన రేపట్టి చలో అసెంబ్లీ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# శ్రీధర్‌బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదు

**-మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేశ్వర్ రావు**

*కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



శ్రీధర్‌బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి రాజేశ్వర్ రావు అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారిని నాయకులను చేసిన ఘనత ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అనేక మందికి పదవులను అందించారని, రాజకీయం అంటే డబ్బులు, ఆస్తులు సంపాదించుకోవడం కానే కాదని, ప్రజాసేవ పేరు ప్రతిష్టలే గొప్ప ఆస్తులని అన్నారు. కానీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు మాత్రం పక్కన ఉన్నవారు చేజారీ పోకుండా పక్క పార్టీ నాయకులపై విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. పట్టు మధు నియంత పాలన గూర్చి చెప్పడం హాస్యస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. పుట్ట మధు విమర్శించిన తీరు యావత్ దళిత జాతికే అవమానమన్నారు. బహుజన బిడ్డనని చెప్పుకునే పుట్ట మధుకు ఒక ఎస్టీ బిడ్డ బెల్లంకొండ కిష్టయ్యకు పిసిసి సభ్యుని పదవి ఇచ్చింది తెలియదా అని ప్రశ్నించారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సమావేశం ఏర్పాటు చేసి ఐలమ్మ గొప్పతనం దాటి చెప్పకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను విమర్శించడం సిగ్గుచేటన్నారు. శ్రీధర్‌బాబును, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలపై మరోమారు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసమావేశంలో వారితో పాటు మాజీ ఎంపిపి రాజనర్సు, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, కొట్టె శ్రీహరి, చీమల రాజు, పసుల మొగిలి, చీమల సందీప్, గొర్రె కొమురయ్య యాదవ్, కొడపర్తి తిరుపతి యాదవ్, బీసుల నర్సయ్య పాల్గొన్నారు.

## కాటారం వార్త

# తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలి

**-మండల వ్యవసాయాధికారి కె.సతీష్**

**-గ్రామాల్లో పత్తి పంటపై రైతులకు అవగాహన**

*మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



పత్తి పంటలో తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని మహాముత్తారం మండల వ్యవసాయాధికారి కె.సతీష్ అన్నారు. సోమవారం మండలంలోని యామన్‌పల్లి, కొర్లకుంట గ్రామాల్లో పత్తి పంటలో, వడలు తెగులు, వేరుకుళ్లు తెగుళ్లను గమనించినట్లు తెలిపారు. ఈయొక్క తెగుళ్ల ఆశించిన పత్తిలో ఆకులు వడలి పోయి కిందకు వేలాడుతుంటాయని తెలిపారు. వేరుకుళ్లు తెగుళ్లు సోకిన మొక్కలు చేనులో గుంపులు గుంపులుగా ఎండిపోతాయని అన్నారు. అట్టి మొక్కలు ఒక్కరోజులోనే చనిపోతాయని తెలిపారు.

-నివారణ చర్యలు:-

1) పత్తి చేనులో నీరు నిల్వకుండా కాలువల ద్వారా బయటకు పంపించాలన్నారు.

2) ఒక లీటర్ నీటికి 3గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ కలిపిన ద్రావణంను మొక్క మొదళ్లలో నేల తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు.

3) నేలలో అత్యధికంగా తేమ ఉన్నప్పుడు, అడుగునందు కాకుండా ,నీటిలో కరిగే ఎరువులైన 13-0-45(పోటాషియం నైట్రేట్) 20గ్రాములు/లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఇలా వారం రోజుల తరువాత మరొకసారి పిచికారి చేయాలని తెలిపారు.

4) యూరియా వంటి నత్రజని ఎరువులను అతిగా మోతాదుకు మించి వాడరాదన్నారు.

5) యూరియా లేదా ఇతర ఎరువులతో పాటు పోటాష్ ఎరువును వాడటం వల్ల మొక్క రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ గూర్చి మాట్లాడే అర్హత పుట్ట మధుకు లేదు

**-టిపిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య**

*మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ గూర్చి, ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గూర్చి మాట్లాడే నైతిక హక్కు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకు లేదని టిపిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య అన్నారు. సోమవారం మహాముత్తారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. అసత్యపు ఆరోపణలతో పుట్ట మధు ఎస్సీలను కించపరిచే విధంగా మాట్లాడినట్లు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో పుట్ట మధు ఎక్కడున్నాడని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పెట్టిన భిక్ష వల్లే పుట్ట మధు అనేక పదవులల్లో కొనసాగినట్లు తెలిపారు. అలాంటి చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ గూర్చి, మానాయకుని గూర్చి మాట్లాడే అర్హత పుట్ట మధుకు ఏమాత్రం లేదని మండిపడ్డారు. ఈసమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గుడిసెలను తొలగించిన అటవీ అధికారులు

*మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని సింగారం రిజర్వ్ ఫారెస్ట్‌లో కాల్వపల్లి గ్రామానికి చెందిన ఐదు దళిత కుటుంబాలు నివాసం కోసం గుడిసెలు వేసుకున్నారు. దీంతో సమాచారం అందుకున్న దూదేకులపల్లి రేంజ్ అటవీ శాఖ సెక్షన్ అధికారి సీతరాం, బీట్ అధికారి రంజిత్ ఆధ్వర్యంలో రంగ ప్రవేశం చేసి అట్టి గుడిసెలను తొలగింపజేశారు. రిజర్వ్ పారెస్ట్‌లో గుడిసెలను వేసుకునేందుకు ఎలాంటి అనుమతులు లేవని, గుడిసెలను ఇలా వేసుకుంటే కేసులు నమోదు చేయడం జరుగుతుందని అలాగే చట్టపరంగా శిక్షార్హులౌతారని అన్నారు.



# విద్యాసంస్థలను తనిఖీ చేసిన డిఈఓ

*కాటారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



మండలంలోని గిరిజన బాలికల పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను డిఈఓ యం.రాజేందర్ సోమవారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని సిసిఈ రికార్డులు మరియు విద్యార్థుల యొక్క సామర్థ్యలను పరిశీలించారు. అదేవిధంగా రిసోర్స్ సెంటర్‌ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో డిఈఓ వెంట గిరిజన బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.చైతన్య, మిస్ కో-ఆర్డినేటర్ గద్దల సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*మొగుళ్ళపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను డిఎస్‌పి మండల కమిటి ఆద్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అద్యక్షుడు జన్నేలక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయుద పోరాటంలో అగ్రకుల భూస్వాములపై పోరాటం చేసి అణగారిన కులాలన్నిటిని ఐక్యం చేసి ఉద్యమించిన నాయకురాలు చాకలి ఐలమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బిసి,ఎస్సి,ఎస్టీ ప్రజల స్వరాజ్యాన్ని నిర్మించడం కోసమే డా.విశారదన్ మహారాజ్ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తో పది వేళ కిలోమిట్లర్ల స్వరాజ్య పాదయాత్ర చేస్తున్నారన్నారు. రజినికాంత్, సాయికుమార్, కుమార్, రవికుమార్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపూర్ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం..!

**-పులి పాదముద్రలను గుర్తించిన అటవీ అధికారులు**

**-భయాందోళనలో అటవీ గ్రామాల ప్రజలు**

*మహాముత్తారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో పులి భయం పోవడం లేదు. పోయ్యిందనుకున్న పులి నర్సింగాపూర్ అటవీ ప్రాంతంలో పులి పాద ముద్రలు అగుపించడంతో మరింత భయానికి అటవీ గ్రామాల ప్రజలు లోనవుతున్నారు. సమాచారం అందుకున్న సంబంధిత అటవీ శాఖ అధికారులు రంగ ప్రవేశం చేసి పులి పాదముద్రలను గుర్తించారు. అడవిలో పులి సంచారం ఉన్న నేపథ్యంలో సంబంధిత గ్రామాల ప్రజలు, పశు కాపారులు, ఇతరులు జాగ్రత్తగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో అడవిలో సంచరించే ప్రయత్నం చేసినా, లేకా పులికి హని తలపెట్టేందుకు ప్రయత్నించినా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున ఎవరూ కూడా భయాందోళనకు గురి కాకుండా కొన్ని రోజుల పాటు అడవికి వెళ్లకుండా ఉంటే పులి సంచరించే ఒక ప్రాంతం నుండి మరొక చోటుకు వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

మొగుళ్ళపల్లి, సెప్టెంబర్12,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెరుమాడ్ల రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. నెల 11 నుండి17 వరకు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన వారికి పార్టీ అద్వర్యంలో నివాళులర్పించడం జరుగుందని దానిలో భాగంగా సోమవారం మండలంలోని కోర్కిశాల గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి అమరులకు నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటి సభ్యుడు గులాం నబి, నిమ్మల రాజయ్య, గడ్డం రాజమెగిళి, మండల కార్యదర్శి రాజయ్య, స్వామి, సమ్మయ్య, కోంరయ్య, రాజేశ్వరావు పాల్గొన్నారు.

## నీళ్లలో నిలబడి నిరసన

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త




జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థులతో కలసి నీళ్లలో నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఒద్దుల సాకేత్‌రెడ్డి మాట్లాడుతూ జంగేడు ప్రభుత్వ పాఠశాల జలమయం అయిందని, చెరువు మాదిరిగా తయారైనప్పటికి సంబందిత శాఖ అధికారులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిలువ ఉండటం వలన విష జంతువులు పాఠశాలలో చేరే అవకాశం ఉంటుందని అన్నారు. నాయకులు నేరేళ్ల జోసప్, మెట్టు అనిల్‌కిరణ్, శ్రావన్, భరత్, కరుణాకర్, నవీన్, అనిల్, అభిలాష్, సందిప్, చందు పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా కల్పించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన సేవలందిస్తే పోలీస్ శాఖ ప్రతిష్ట పెరుగుతుందని బాధితులకు మేమున్నామని భరోసా కల్పించాలని చట్టపరంగా న్యాయం చేయాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ సురేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ పిర్యాదులను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజాదివస్‌లో పిర్యాదులను స్వీకరించి తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# జేపసి ఆధ్వర్యంలో తహసీల్ధార్ కార్యాలయం ముందు నిరసన

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి నాయకులు హెచ్చరించారు. సోమవారం తహసీల్ధార్ కార్యాలయం ముందు కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ముట్టడి కార్యక్రమం అనంతరం పర్సనల్ మేనేజర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు క్యాతరాజు సతీష్ (ఏఐటియుసి), సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీఐటియు జిల్లా నాయకులు కంపేటి రాజయ్య మాట్లాడారు. గతంలో సింగరేణి కాంట్రాక్ట్ కారి ్మకులకు సీఎం కేసిఆర్ పర్మినెంట్ చేయటంతో పాటు జీతాలు పెంచుతామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీని సీఎం కేసిఆర్ నేటి వరకు అమలు చేయలేదన్నారు. కనీసం కార్మిక సంఘాలు జేబీసీసీఐలో చేసుకున్న ఒప్పందం కూడా అమలు చేయటం లేదని, తద్వారా కాంట్రాక్ట్ కారి ్మకుల బతుకులు చిన్నాబిన్నం అవుతున్నాయన్నారు. గత ఏడాది జూన్ నెలలో కార్మికుల జీతాల పెంపు జీవో నెంబర్ 22 విడుదల చేసి నేటి వరకు గెజిట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా మృతి చెందిన కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు ఇప్పటి వరకు ఎక్స్‌గ్రేషియా చెల్లించలేదని, లాభాల వాటాను సైతం వారికి ఈ సారి అందజేయాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. నాయకులు కుదుదుల వెంకటేష్, సెగ్గెం రాజేష్, మదునమ్మ, లక్ష్మి, సుధాకర్, స్వామి, నరేష్, సంపత్, మహేందర్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## పోస్టర్‌ను విడుదల చేసిన డీఈఓ

భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త



మండల విద్యాశాఖాధికారులు, కాంప్లెక్స్ నోడల్ అధికారులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంను పురస్కరించుకొని పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రాజేందర్ మాట్లాడుతూ పాఠశాల విద్యలో ప్రాథమిక స్థాయి పునాదివంటిదని ప్రాథమిక స్థాయి పూర్తి అయ్యే సరికి విద్యార్థుల్లో మౌళిక భాషా గణిత సామార్థ్యాలు సాధన జరిగినప్పుడే భవిష్యత్ అభ్యసనము అర్ధవంతంగా మారుతాయని అన్నారు. సమాజ అభివృద్ధి జాతీయ అభివృద్ధి ఆర్థిక అభివృద్ధిలో విద్య చాలా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. మండల విద్యాధికారులు దేవ, రఘుపతి, సురేందర్, ప్రభాకర్, కాంప్లేక్స్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం

రేగొండ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సూదం సాంభమూర్తిని ఘనంగా సన్మానించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ శ్రీనివాస్ తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..బాగిర్ధిపేట ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సూదం సాంభమూర్తిని గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా పాఠశాల విద్యాశాఖ నుండి 2022సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ వ్యాయామ విద్య ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. అవార్డు గ్రహీత సూదం సాంభమూర్తి మాట్లాడుతూ..2015వ సంవత్సరం నుంచి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నానని అవార్డు రావడంలో మరింత బాధ్యత పెరిగిందన్నారు. పాఠశాల నుంచి విద్యార్థులను జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో పోటీలకు తీసుకు వెళ్లినందుకు మరియు తోటి ఉపాధ్యాయుల ప్రేరణ, విద్యార్థులు ప్రదర్శించిన క్రీడా నైపుణ్యాలు అవార్డు వచ్చేందుకు దోహదపడ్డాయని మాట్లాడారు. ఈసన్మాన కార్యక్రమంలో ఇంద్రసేన రెడ్డి, వేల్పుల రాజు, ఒనసాకల రాజయ్య, అంకం శ్రీనివాస్, అనురాధ, సూదమల్ల మురళి, గుండా రమేష్, చెన్నా సరిత, చంద్రమౌళి, అటెండర్ రఘు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**-జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణీ బుర్ర సునీత**

**-స్వచ్ఛ ఆరోగ్య గురుకుల విద్యాలయాలే లక్ష్యం**

**-పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య**

చిట్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని, స్వచ్ఛ ఆరోగ్య గురుకుల విద్యాలయాలే లక్ష్యంగా ముందుకు సాగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారిణీ బుర్ర సునీత తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల ఆశ్రమ, కళశాల, పాఠశాలను వారు సోమవారం సందర్శించి పరిశీలించారు. వంటగది, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం కనబడుతుందని చెప్పారు. విద్యార్థులు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని తెలిపారు. పాఠశాల సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకొని, వారితో సహపంక్తి భోజనం చేశారు. వారి వెంట ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నివేశన స్థలాల పట్టాలు పంపిణీ చేసిన జెడ్పీటీసీ సాగర్

చిట్యాల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని బావుసింగ్‌పల్లి గ్రామ శివారు చెంచు కాలనీకి చెందిన 23మంది చెంచు కుటుంబాలకు నివేశన స్థలాల పట్టాలను జెడ్పీటీసీ గొర్రె సాగర్ సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి 23మంది చెంచు కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించేందుకు రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది, గ్రామంలో సర్పంచ్ దామరబోయిన నారాయణ రావు అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిధిగా జెడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. నిరుపేదలైన చెంచులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఆర్‌డిటి స్వచ్ఛంధ సంస్థ పక్కా గృహాలు నిర్మించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈఅవకాశాన్ని చెంచులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో స్వచ్ఛంధ సంస్థ ఆర్డినేటర్ పద్మ, ఏరియా టీం లీడర్ లక్ష్మణ్, రెవెన్యూ అధికారి రాజు, మాజీ సర్పంచ్ బండి సదయ్య, వార్డు సభ్యులు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

### - ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు

*మరిపెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తున్నామని ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆళ్లగడ్డ తండ సమీపాన ఉన్న సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛ గురుకుల ముగింపు కార్యక్రమంలో ఆమె హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ గురుకుల కార్యక్రమాన్ని కేవలం 7 రోజులు కాకుండా ప్రతి రోజు పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు ఆంగ్లమాధ్యమంలో బోధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అయినాల




## దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందించాలి

### - కులవివక్షత వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

జిల్లాలో ఉన్న ప్రతి దళిత కుటుంబానికి 300 యూనిట్లు ఉచితవిద్యుత్‌ను అందించాలని కులవివక్షత వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ జిల్లా అధికారికి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల నిర్లక్ష్యం చూపకుండా రాజ్యాంగపరమైన హక్కులను కల్పించాలన్నారు. రాష్ట్రంలో 342 జీవోను అమలు చేసి ఉచిత విద్యుత్ అందించాలని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విద్యుత్ శాఖకు చెల్లించి దళిత కుటుంబాలకు ఉచిత కరెంటు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యనమల కిరణ్; ఉపాధ్యక్షులు ఇస్సంపల్లి సైదులు, పెట్టిక వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

### - ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి

*తొర్రూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు కేంద్ర ప్రభుత్వం పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాలలో సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వారి వేతనాలను పెంచాలన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు రెక్కలు ముక్కలు చేసుకొని బొగ్గును ఉత్పత్తి చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 32వేల కోట్ల రూపాయలు బొగ్గు ద్వారా ఆదాయం లభిస్తుందని ఎంత కష్టపడ్డా సామాన్యుడికి కాంట్రాక్టు కార్మికునికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు స్వామి, హరి, వెంకటేష్, రాము, పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో జరిగే మహాసభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్తు విద్యార్థి పోరాటాల రూపకల్పనకు ఈ నెల 4 నుండి 16 వరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్లో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో జరుగుతున్న మార్పు కోసం రాబోయే రోజుల్లో భవిష్యత్తు ఉద్యమాల రూపకల్పన ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ఎస్ఎఫ్ఐ జాతీయ నాయకత్వంతో పాటు రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గుగలోతు సూర్యప్రకాష్, సింహాద్రి, ప్రవీణ్, రాజేష్, రంజిత్, మహేష్ పాల్గొన్నారు.



## సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

### - సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

*మహబూబాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ 11 నుండి 17 వరకు జరుగుతున్న సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా 13 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా జీపుజాత ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు డోర్నకల్ మండలంలోని పెరుమాళ్ల సంకీస అమరవీరుల స్థూపం వద్ద ప్రారంభమవుతుందని, 17న తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో ముగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిలా కార్యదర్శి బి. విజయ్ సారధి, బి. అజయ్, తమ్మెర విశ్వేశ్వరరావు, పెరుగు కుమార్, నవీన్, మాలోత్ రవీందర్ నాయక్, శ్యాంప్రసాద్, రమేష్, పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కూలీ బంధు ప్రవేశపెట్టాలి

*మరిపెడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని దళితులకు దళితబంధు పథకం అమలుచేస్తున్నట్లు వ్యవసాయ కూలీలకు కూలీబంధు ప్రవేశపెట్టాలని



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. సోమవారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం 10వ మండల మహాసభ పుల్లూరు దేవయ్య అధ్యక్షతన నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అట్టడుగు వర్గాల హక్కుల కోసం, పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలీ ధరలు పెంచాలన్నారు. 1934 నాటి నుండి నేటి వరకు భూస్వాముల గ్రామీణ పెత్తందార్లు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీ సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసిన ఘనత మనదేనన్నారు. అనంతరం 13 మంది సభ్యులతో కూడిన నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, మధుసూధన్, రామన్న, అనంతాచారి, రమేష్, మల్లయ్య, రాజన్న, పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

*చిన్నగూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ప్రాథమిక వైద్యాధికారి కర్ణాకర్ అన్నారు. సోమవారం మండలంలోని ఉగ్గంపల్లి



గ్రామంలో ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రంలో నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అలాగే గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 19 సం॥లలోపు పిల్లలకు నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ వారోత్సవాల్లో భాగంగా శ్రీమంతం

*తొర్రూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:*

అంగన్వాడీ సెంటర్లో పోషణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం అంబరిల్లా ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని అమర్‌సింగ్ తండలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేష్ నాయక్, సామాజిక సేవా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

పోలీసుల అండతో చేపట్టే అరెస్టులతో ప్రభుత్వం ఉద్యమాలను ఆపలేదని కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్ అన్నారు. న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్ఏలు చేపట్టిన సమ్మెలో భాగంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ముట్టడికి సంఘీభావం ప్రకటించింది. దీనిని అడ్డుకునేందుకు ముందస్తుగా పోలీసులు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని పోలీస్టేషన్‌కు తరళించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ బంగారు తెలంగాణ అంటూనే ముఖ్య మంత్రి రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ చేస్తున్నాడన్నారు. సామాన్యప్రజలతో పాటు ఉద్యోగులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలంటూ వీఆర్ఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికే ఎంతో మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై పంపించారు. అరెస్టు అయిన వారిలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు శ్రావణ్, కందిక పవీణ్, కోల విజయ్, అశోక్‌రెడ్డి, మంద నరేష్, మైదం రాకేష్, విజయ్, స్వామి, రాజు తదితరులు ఉన్నారు.

**నల్లబెల్లిలో....**

వీఆర్ఏలకు మద్దతుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులకు అర్ధరాత్రి అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు అరెస్టులకు భయపడేది లేదని నల్లబెల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తమ సురేష అన్నారు. వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ అద్యక్షులు పురుషోత్తం సురేష , కాసంపల్లి ప్రభాకర్, నల్లబెల్లి మండల యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జి మంద చింటు తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువు పొడిగింపు

**పెద్దవంగర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

ఈ విద్యాసంవత్సరానికి గాను ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ఓపెన్ స్కూల్ ప్రవేశాల గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు ఓపెన్ స్కూల్ జడ్పీహెచ్ఎస్ పెద్దవంగర కోఆర్డినేటర్ ఎర్రోజు విజయ్ కుమార్, ఆసిస్టెంట్ కోఆర్డినేటర్ సదయ్యలు ఓ ప్రకటనలో తెలిపారు .ఆపరధ రుసుము చెల్లించి ఈ నెల 24వ తేదీ వరకు ప్రవేశాలు పొందవచ్చని వారు వెల్లడించారు .అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్‌ను వెంట తెచ్చుకుని మండల కేంద్రంలో



గల ఆధ్యయన కేంద్రంను సంప్రదించి దరఖాస్తు చేసుకో వాలన్నారు .వివరాలకు 9490452794 నెంబరుకు సంప్రదించాలని పెర్కొన్నారు.

.

## గొల్ల కురుమలకు నగదు బదిలీ వర్తింప చేయాలి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

గొర్రెలు, మేకలకు బదులు గొల్ల కురుమలకు నగదు బదిలీ వర్తింప చేయాలని చెన్నారావుపేటలోని బీరన్న గొల్ల కురుమ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కుండె కుమారస్వామి అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట



పశువైద్యాధికారిని సోమవారం సంప్రదించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకల పంపిణిలో మధ్య దళారీల బెడద ఉందన్నారు. కొంత మందికి అన్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి వాటిని పక్కనపెట్టి ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు నగదు బదిలీ పథకాన్ని వర్తింప చేయాలన్నారు. దీంతో అవకతవకలు అరికట్టి అర్హులకు న్యాయం జరుగుతుందన్నారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరిగె రవి, కుండె రవి, బూషబోయిన సాంబయ్య, నర్సయ్య, కంకల కుమారస్వామి పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామశివారు రాజీవ్‌నగర్(నెంబర్‌వన్ కాలనీ)లోని పాఠశాల విద్యార్థులకు మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన దాత



పల్లెపోతుల లక్ష్మినర్సయ్య తనవంతు సహకారం అందించారు. ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు తోడ్పాటును అందించే కార్యక్రమంలో భాగంగా దాత స్వచ్చందంగా ముందుకు వచ్చారు. విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు బుక్కులు అందించారు. అలాగే కాలనీలోని నిరుపేదలకు తనవంతు సహకారం అందించారు. పేద కుటుంబాలకు దాత దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎలాంటి స్వార్థ్యం లేకుండా దాత లక్ష్మినర్సయ్య ముందుకు రావడం ఎంతో గర్వకారణమన్నారు. పేదలకు చేయూతనందించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహకారాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేనా యూత్ అధ్యక్షులు జంగిలి కిరణ్, హోమ్‌గార్డు ఆకులపల్లి రమేష్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు హమీద్, భాను, మాధురి, కాలనీ పెద్దలు బర్ల దేవదాసు, తీగల అశోక్, పసునూరి యాకుబ్, జంగిలి సదయ్య, బొమ్మకంటి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న నగర కమీషనర్ పీ.ప్రావీణ్య

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జీడబ్ల్యూఎంసీలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం



సందర్భంగా నగర ప్రజల నుంచి పలు సమస్యలపై వినతులను స్వీకరించిన నగర కమీషనర్ పీ ప్రావీణ్య ఈఈ సందర్భంగా నగర కమీషనర్ ప్రజలు వారి సమస్యలపై గ్రీవెన్స్ కార్యక్రమంలో అందించినటువంటి వినతులను పరిగణలోకి తీసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఉన్నతాధికారులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఎస్‌పి పార్టా నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జిగా బుర్రి సాగర్

**నర్సంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట మండలం నాగూర్లపల్లి గ్రామానికి చెందిన బుర్రిసాగర్‌ను బిఎస్పీ పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నియమిస్తున్నట్లు వరంగల్‌జిల్లా అధ్యక్షులు మంద శ్యామ్‌సుందర్ నియమక పత్రాన్ని బుర్రిసాగర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్రి సాగర్ మాట్లాడుతూ నావంతు బాధ్యతగా బీఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అదేవిధంగా నియమకానికి సహకరించిన వారందరికికృతజ ఒతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కోఆర్డినేటర్లు గొడిశాల అశోక్‌గౌడ్, జిల్లా కోఆర్డిఏటర్ మాదారపు రవికుమార్, జిల్లా కోశాధికారి వేల్పుల రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి శ్రీనివాస్, ముదిరాజ్, వనర్సపేట నియోజకవర్గ ఇంచార్జి బస్కె నాగరాజు, వరంగల్ తూర్పు అధ్యక్షులు జన్ను భరత్‌లు పాల్గొన్నారు.



## నులి పురుగుల నివారణకు కృషి చేయాలి

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

చిన్నారుల ఎదుగుదలకు ఆటంకంగా ఉండే నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి దిలీప్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంపై వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు సోమవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఈ నెల 15న మండలంలోని అన్ని పాఠశాలలు అంగన్‌వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల చిన్నారులందరికి ఆల్‌బెండోజోల్ మాత్రతు వేయించాలన్నారు. మాత్రలు వేయడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దయాకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, రాధ, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గ్రంధాలయానికి పుస్తకాలు అందజేత

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

చెన్నారావుపేట శాఖా గ్రంధాలయానికి పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన నాంపెల్లి శ్రీనివాస్ పుస్తకాలు అందజేశారు. నిరుద్యోగ యువతీ యువకులకు విజ్ఞానాన్ని అందించి గ్రంధాలయాన్ని పటిష్టం చేసేందుకు ముందుకు వచ్చారు. తన యొక్క తండ్రి నాంపెల్లి కొమురయ్య జ్ఞాపకార్ధం రూపాయలు 20వేల విలువ కలిగిన పుస్తకాలను చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నందున పోటీ పరీక్షలకు సిద్దమయ్యే వారికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇలాంటి అవకాశాన్ని యువకులు వినియోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పుస్తకాలు అందించేందుకు తాము సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, పశువైద్యాధికారి మంజిలాల్, కుండె కుమార్, అల్లాడి భాస్కర్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

**కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలం కేంద్రంలోని మానవ వనరుల విద్యాకే ంద్రంలో పనిచేస్తూ ఉత్తమ ఉదో ్యగులుగా ఎంపికైన ఖాదర్, స్వాతిలను ట్రాస్మా మండలశాఖ



ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 5న ప్రభుత్వం వీరిని ఉత్తమ ఉదో ్యగులుగా ఎంపిక చేసి సన్మానించారు. తమ ఉద్యోగ భాధ్యతల నిర్వహణలో అంకితభావాన్ని ప్రదర్శించి అవార్డులు పొందిన వీరిని ట్రాస్మా ఆధ్వర ్యంలో కూడా సన్మానించారు. కష్టపడి పనిచేసే తత్వం ఉన్నవారికి గుర్తింపు దానంతట అదే వస్తుందని ఈ సందర్భంగా సంస ్థ ప్రతినిధులు మాట్లాడుతూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా మండల అధ్యక్షుడు జోగు డాంగయ్య, డివిజన్ అధ్యక్షుడు యాకాంతంగౌడ్, గంజి వీరేందర్, చిన్నాల కట్టయ్య, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## నిజాంకు వ్యతిరేకంగా పోరాడిన యోధులను స్మరించుకోవాలి

**కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**



నిజాం ముష్కరులకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన కమ్యునిస్టు యోధులను స్మరించుకోవాలని, వారి పోరాట సూ ్ఫర్తితో భవిశ ్యత్ ఉద్యమాలు చేపట్టాలని ఎంసిపిఐయు జిల్లా కార ్యదర్శి కంచ వెంకన్న అన్నారు. విలేజ్ కేసము ద్రంలో సోమవారం ఎంసిపిఐయు పార్టీ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ సాయుధ పోరాటంలో వీర మరణం పొందిన యోధులకు ఘనంగా నివాళులర్పించారు. పార్టీ పిలుపు మేరకు ఈనెల 11 నుండి నిర్వహిసు ్తన్న పోరాటాల వారోత్సవాలలో భాగంగా సోమవారం విలేజి కేసముద్రంలో కూడా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్ పాలకులు నియంతృత్వ పోకడలను అనుసరిస్తున్నారని ఆరోపించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట వీరుల చరిత్రను వీరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జాటోతు బిచ ్చ, వెన్నుఎల్లయ్య, అనుమాల రమేష్, వేల్పుల వెంకన్న, కందుకూరి రమేష్‌రాజు, గొల్లకొండ సూరయ్య పాల్గొన్నారు.

## పంచాయతీల ఆడిట్‌లు మళ్లీ చేయాలి

**గంగారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని గ్రామపంచాయతీల రికార్డుల ఆడిటింగ్ తిరిగి నిర్వహించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి డిమాండ్ చేసారు. గంగారం మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల పంచాయతీలలో నిర్వహించిన ఆడిట్లు సక్రమంగా జరగలేదని, పంచాయతీల వార్డు సభ్యులు, ప్రజల సమక్షంలో జరగాల్సిన ఆడిట్ ఆ విధంగా జరగలేదని ఆరోపించారు. సర్పంచ్‌లు, ఆడిట్ అధికారులు మండల కేంద్రంలో కూర్చొని తప్పుడు రికార్డులతో, తప్పుడు రశీదులు చూపించి ఆడిట్‌లు పూర్తి చేయించుకున్నారని ఆరోపించారు. ఫలితంగా పంచాయతీలలో చోటు చేసుకున్న నిధుల దుర్వినియోగం బయటకు రాలేదని అన్నారు. వీధిలైట్లు, నర్సరీల మొక్కల కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సువర్ణపాక వెంకటరత్నం, మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పోషకాహార వారోత్సవాలు

**కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

మండలంలోని ఇంటికనె ్న గ్రామంఅలోని అంగన్వాడీ కేంద్రంలో



సోమవారం పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనపారపు సరితరమేష్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, చిరుధాన్యాల వంటి పోషకాహారాన్ని అందించాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చెలగొల రజిత, సిడిపిఒ డేబోర, సూపర్‌వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్లు సునీత, నాగమణి, లింగమ్మ పాల్గొన్నారు.

## దాడి ఘటనలో కేసు నమోదు

**కేసముద్రం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

కేసమ్ముద్రం స్టేషన్‌కు సంబంధించిన బాదావత్ సమున్‌తో పాటు మరి కొంతమందిపై దాడి జరిగిన ఘటనలో బడితండాకు చెందిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. తమపై బడితండా వాసులు దాడి చేసినట్లు బాదావత్ సుమన్ ఇచ్చిని ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అర్హులైన వారందరికి పెన్షన్ ఇవ్వాలి

**బచ్చన్నపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

మండలంలో అర్హులైన వారందరికి పెన్షన్లు అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం అర్హులైన పింఛన్ దారులను కూడా ఇబ్బంది పెట్టే విధంగా చేస్తూ అసలైన లబ్ధిదారులకు పెన్షన్ అందడం లేదన్నారు. ప్రభుత్వం 57ఏళ్లకే పెన్షను అని ప్రనకటన చేసుకుని కేవలం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇచ్చి చేతులు దులుపుకుని ఇప్పుడు సైట్‌ని క్లోజ్ చేయడం వలన ప్రస్తుతం దరఖాస్తు చేసేవారికి 65సంవత్సరాలు ఉన్నా వాళ్లనే తీసుకుని మిగతా ఫైల్‌లు వెనక్కి




పంపించి వేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా 57ఏళ్లకు పింఛన్ దరఖాస్తులు తీసుకుని మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన చేపడుతామని అన్నారు.

## కేంద్రం, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

దేశంలోని అన్నిమతాలకు భద్రత కల్పించేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. సోమవారం మండలంలోని రాఘవాపూర్ గ్రామంలోని ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ రానున్న రోజులలో చేపట్టబోయే పథకాల గురించి ఆయన వివరించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వాలు నిత్యావసర సరుకులపై అధికధరలు పెంచి సామాన్య ప్రజల గోస పెడుతుందన్నారు. రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకులపై ధరలు తగ్గించే విషయాలను దైవజనులకు, గ్రామస్తులకు వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దేవరం బాలస్వామి, ఆనందం, మోజెస్, ప్రవీన్, యాకూబ్, దానియల్, ప్రభుదాస్,ఫాస్టర్, సుదర్శన్, కుమార్ పాల్గొన్నారు.






## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌పంపిణీ

**జఫర్‌గడ్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికిచెందిన సొంటిరెడ్డి భావనకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును వైస్ ఎంపీపీ కనకయ్య బాధితులకు




సోమవారం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగిందని కనకయ్య తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేష్‌గౌడ్, మండల జాయింట్‌సెక్రటరీ పులిధ నుంజయగౌడ్, మండల నాయకులు కోరుకొప్పుల రాజు, బైరు రాజేందర్, రైతు కో-ఆర్డినేటర్ గట్ల రమేష్‌రెడ్డి, యూత్ అధ్యక్షులు గట్టు రాజశేఖర్, మండల మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి.మహమూద్, పాల్గొన్నారు.

## సతీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జాయ శ్రీశైలం

**జనగామ టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:**

టీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి టీఎస్ఆర్ఇడిసివో చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా జనగామ పట్టణ టీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి జాయ శ్రీశైలం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్‌రెడ్డి సోషల్ మీడియా ద్వారా బీజేపీ చేసే అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్



చేస్తున్న అభివృద్ధిని, అమలు చేస్తున్న సం క్షేమ పథకాల గురించి ప్రజలకు సోషల్‌మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారన్నారు.

## ఫిల్టర్ బెడ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి మేయర్

**-నీటి సరఫరా తీరును అధికారులను అడిగి తెలుసుకున్న మేయర్**

**పోచమ్మమైదానం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో గత కొన్ని రోజులుగా మంచినీరు ఆకుపచ్చ వర్ణంలో కలుషితమైన నీరు నగరానికి సరఫరా అవుతున్న నేపధ్యంలో విషయం తెలుసుకున్న నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా పరిధిలోని 22వ డివిజన్ దేశాయిపేట ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌ను సొమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత వారం రోజులుగా రంగు మారిన త్రాగునీరు సరఫరా అవుతుందని ఫిర్యాదులు వచ్చాయని, ఇందుకు గల కారణాలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాని మేయర్ అధికారులకు ఆదేశాలు .జారీ చేశారు. అనంతరం నీటి సరఫరా ఈఈ మేయర్‌కు ఈ విషయంపై వివరణ ఇస్తూ వృక్ష సంపద, ఐరన్ ఆక్సైడ్ వంటి సేంద్రియ పదార్థాలు నీటిలో కలవడమే ఇందుకు కారణం అని, ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి సరిచేసి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం రంగులేని నీటిని సరఫరా చేయడం జరుగుతుందని, దీనివల్ల ప్రజలకు ఎలాంటి హానీ కలిగే అవకాశం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి అనిల్, సుంకరి మనీషా శివ కుమార్, ఈఈ రాజయ్య డీఈలు నరేందర్, శ్రీనాథ్, ఏఈ మొజామిల్ పాల్గొన్నారు.

# ఓవర్ లోడ్ లారీలను తనిఖీ చేయాలి

## చెక్ పోస్టుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

## గోదావరి వద్ద కరకట్టల డ్యామెజి రిపోర్టు ఇవ్వాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో ఇసుక ర్యాంపుల విధానపరమైన అంశాలపై సొసైటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తొమి ది లక్షల క్యూసెక్కుల నీరు రావడం కలన కరకట్టలు పూర్తిగా ధ్వంసమైన నేపథ్యంలో వాటి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుక ర్యాంపులకు సంబంధించి పట్టా భూములు నది సమీప ప్రాంతాల్లో ఉన్నట్లయితే వాటిని రద్దు చేయాలని అధికారులకు సూచించారు. ఇసుక లారీల అధిక లోడును నియంత్రించాలని జవహర్ నగర్ చెక్ పోస్టు దగ్గర సిబ్బందిని ఏర్పాటు చేసి సీసీ కెమెరాల నిఘా తప్పనిసరి అని లారీలను తనిఖీ చేయాలని, రూట్ మ్యాప్ ఖచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. భద్రాద్రి మీదుగా వచ్చే లారీలను బ్రహ్మణపల్లి చెక్ పోస్టు దగ్గర నియంత్రించాలని వే బిల్ పక డ్బందీగా అమలు చేయాలని, ఆ లారీలను ములుగు జిల్లా మీదుగా రాకుండా చూడాలని తెలిపారు. ఇసుక లారీల కారణంగా జాతీయ రహదారిపై ఇప్పటికే చాలా ప్రమాదాలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. గోదావరి నది సమీప కరకట్టలు డ్యామేజ్ అయిన వాటిని రిపోర్ట్ తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇసుక ర్యాంపు వివరాల యొక్క వివరాలు ఏడి మైనింగ్ రామాచారి పవర్ పాయింట్ ప్రజెంటేషణ్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. వరదల సమయంలో నీరు ఉన్న ప్రాంతాల్లో ఇసుక సొసైటీలతో సమావేశం ఏరా ్పటు చేసి పెండింగ్‌లో ఉన్న భూముల సర్వేను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మైనింగ్ ఏడి రామాచారి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

జిల్లాలో ఖచ్చితమైన వివరాలు ఇచ్చి తప్పులు లేని ఓటరు జాబితాను బలోపేతం చేయాలని కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు జాబితా బలోపేతం గోడ పత్రిక పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు తక్కువ ఉన్న గ్రామాలలో ఓటర్ నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఫారం 6 బి నింపి ఓటరు గుర్తింపు కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని, మహిళా ఓటర్లకు సమాచారం అందించి చైతన్యం చేయాలని అన్నారు. కొత్తగా ఓటరు నమోదుకు ఫారం 6 వినియోగించి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫారం 8 ద్వారా మార్పులు, సవరణలు, ఇంటి చిరునామా వివరాలు దివ్యాంగులుగా గుర్తింపు వంటివి సవరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డీఆర్ఓ కె. రమాదేవి, ఏఓ విజయభాస్కర్, డిటి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ మండలాల ప్రజలు ప్రజావాణిలో వివిధ సమస్యలపై విన్నవించుకున్న వినతులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట సమావేశ మందిరంలో ప్రజల నుండి వినతి పత్రాలను తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు విన్నవించుకున్న ధరఖాస్తులపై ఆయా మండల అధికారులు పరిశీలించి ఆ సమస్యకు పరిష్కారం వెంటనే చూపాలని, పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వివిధ శాఖల జిల్లా వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అర్హత లేనివారికి సర్టిఫికెట్లు

## నర్సింగ్ ట్రైనింగ్ యువతుల జీవితాలతో చెలగాటం

## పోలీసులను ఆశ్రయించిన విద్యార్థినులు



**మహబూబాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాల నుండి నర్సింగ్ ట్రైనింగ్ చేస్తున్న యువతుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా వైద్యాధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థి సంఘాలతో పాటు నర్సింగ్ ట్రైనింగ్ చేసిన విద్యార్థులు ఆరోపించారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సర్టిఫికెట్లు ఇవ్వాలని ట్రైనింగ్ చేసిన విద్యార్థులు కోరగా అందుకు వైద్యాధికారులు వివిధ కారణాలు చెపుతూ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, కొంతమంది ఆసుపత్రిలో ట్రైనింగ్ సర్టిఫికెట్లకు డబ్బులు ఇస్తేనే ఇస్తారని చెప్పడం జరుగుతుందని ఆరోపించారు. అలా డబ్బులు ఇవ్వకుంటే ఏ పని కాదని, జిల్లా కలెక్టర్‌కు చెప్పుకున్నా పర్వాలేదని వైద్యులు చెప్పడం జరుగుతుందని ఆరోపించారు. అందుకే పట్టణ పోలీసులను ఆశ్రయించడం జరిగిందని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా వైద్యాధికారులు మేము నర్సింగ్ ట్రైనింగ్ చేసిన సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు.

# ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కారం

**ప్రభాతవార్త ప్రతినిధి జనగామ:** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో గ్రీవెన్స్‌డే సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి పలు విజ్ఞప్తులు స్వీకరించారు. ఈసందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం రాఘవాపూర్‌కు చెందిన గౌడ కులస్తులకు కోటివరాల పథకం కింద 15మందికి నాలుగు ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని, కబ్జాదారులు ఆక్రమించి విక్రయిస్తున్నందున అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎల్లస్వామి, మల్లేశ్, వెంకటస్వామి తదితరులు విజ్ఞప్తిచేశారు. పాలకుర్తి మండలం చెన్నూరుకు చెందిన రైతు బన్నెపాక అంజయ్య తన దరఖాస్తు అందిస్తూ ప్రభుత్వం ఎస్సారెసి ్ప కాలువకింద 1.7ఎకరాల భూమికి 7లక్షల 5వేలు జమచేశారని, తన తమ్ముడు సోమనర్సయ్య ఫిర్యాదుతో హోల్డ్‌లో పెట్టారని, విచారణ జరిగి తనదే అని అధికారులు నిర్ధారించినా బ్యాంక్ అధికారులు హోల్డ్‌లో పెట్టడం వలన నేటికీ నగదు తీసుకోలేకపోతున్నానని అధికారులకు వివరించారు. గోపరాజుపల్లికి చెందిన నర్సింహులు తన కూతురు రెడ్డబోయిన హస్మిత వివాహం 2017లో జరిపించడం జరిగిందని, కళ్యాణ లక్ష్మీకి దరఖాస్తు చేసుకోగా నేటికీ మంజూరు కాలేదన్నారు. బచ్చన్నపేట మండలం లింగంపల్లికి చెందిన కె.రాంరెడ్డి తాను లారీ ప్రమాదంలో దివ్యాంగుడిగా మారానని, వికలాంగుల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జనగామ మండలం వావిలాలకు చెందిన వనపర్తి కృష్ణయ్య 2019లో కారు ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోయి ఎర్రగడ్డ ఆస్పత్రిలో చికిత్స పొందినట్లు తెలుపుతూ సదరంలో ధ్రువీకరణపత్రం మంజూరు చేయాలని కోరారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈగ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మీ, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పంచాయతీ అవార్డుల కొరకు పూర్తి సమాచారం అందించాలి



**భూపాలపల్లి, సెప్టెంబర్12, ప్రభాతవార్త** ప్రతి గ్రామ పంచాయతి కేటగిరిలలో జాతీయ పంచాయతీ అవార్డు కొరకు ధరఖాస్తు చేసుకునే విధంగా పూర్తి సమాచారంను అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ దివాకరతో కలసి జాతీయ పంచాయతి అవార్డుల కార్యక్రమంపై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు గ్రామ పంచాయతి స్థాయిలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో భాగంగా 9 కేటగిరిల వారిగా గుర్తించటం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా 2021-22 సంవత్సరానికి గాను జాతీయ పంచాయతి అవార్డులకుగాను పూర్తి సమాచారంను అందించాలని సూచించారు. పంచాయతి అవార్డులలో భాగంగా పేదరికం లేని మెరుగైన జీవనోపాది, ఆరోగ్యకరమైన పంచాయతి, బాలల స్నేహపూర్వక పంచాయతి, నీటి సమృద్ధి గల పంచాయతి, పరిశుభ్రమైన పచ్చదనం గల పంచాయతి, స్వయం సమృద్ధి మౌళిక సదుపాయాలు ఉన్న పంచాయతి, సామాజిక భద్రత పంచాయతి, మంచి పరిపాలన, మహిళా స్నేహపూర్వక పంచాయతి వంటి 9 కేటగిరిలలో పోటీల నిర్వహణ అనంతరం ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు. ఎంపికైన పంచాయతిలకు జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో డిపిఓ లత, డిఆర్‌డిఓ పురుషోత్తం, జడ్పీ సీఈఓ శోభారాణి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ శ్రీరాం, సిపిఓ సామ్యూల్, ఈడిఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## యుద్ధ ప్రాతిపాదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యుద్ధప్రాతిపాదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులకు సూచించారు. గత అనుభవాల దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలని ములుగు, భూపాలపల్లి, వరంగల్, మ్ముడి కలెక్టర్లు, సీపీ ఎస్పీలకు, ఇతర ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్ధేషం చేశారు. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏ విధమైన ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా వర్షాలు భారీగా కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని మరికొద్ది రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్నది. ఇదే సమయంలో వర్షం ప్రభావం వల్ల రాష్ట్రంలోని ప్రభావిత ప్రాంతాలు ప్రత్యేకించి ములుగు, భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, కాజిపేట, జనగామ ప్రాంతాల్లో అధికారులు అలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ఇదిలా ఉండగా ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాల పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. వర్షాకాల సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వెంటనే జిల్లా పరిషత్ సీఈవోలు, ఎంపిడివోలు, ఏంపిలోలు, గ్రామ కార్యదర్శులను అప్రమత్తం చేయాలని మంత్రి సూచించారు. ప్రజలు సైతం వర్షాలు తగ్గే వరకు ప్రయాణాలు పెట్టుకోవద్దని, రోడ్ల మీదకు రావద్దని చెప్పారు. అ ప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ప్రజావాణిలో వచ్చిన ధరకాస్తులను వెంటనే పరిష్కరించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హనుమకొండ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకొని ప్రజలకు వెంటనే సేవలు అందించాలన్నారు. సొమవారం ప్రజావాణి కార్యక్రమంలో (79) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, రెవిన్యూ డివిజనల్ అధికారి వాసుచంద్ర, డిఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

